

సంపుటి : 18
సంచిక : 112
Vol : 18
Issue : 112

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శుక్రవారం 26 జూన్ 2026
Warangal, Friday 26 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859


# వివాదాలతో అందరికీ నష్టం



- చర్చలతో సమస్యలు పరిష్కరించుకుందాం
- మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకేచోట
- తుంగభద్ర ప్రాజెక్టు చరిత్రలో చారిత్రాత్మక ఘట్టం..
- చంద్రబాబు, రేవంత్, నేను కలిసి చరిత్ర సృష్టిస్తాం..
- డీకే శివకుమార్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- తెలంగాణకు 10 టీఎంసీల నీరు రావాలి : రేవంత్

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కీలకంగా ఉన్న తుంగభద్ర నదికి సంబంధించి.. కీలక పరిణామం చోటు చేసుకుంది. వర్షాకాలం ప్రారంభం కావడంతో తుంగభద్ర నదిపై నిర్మించిన డ్యామ్‌కు సంబంధించిన గేట్ల మరమ్మతులు పూర్తి చేశారు. ఈ క్రమంలోనే కర్ణాటకలోని హోస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్‌లో భాగంగా కొత్తగా 33 క్రస్ట్ గేట్లను ఏర్పాటు చేయగా.. తాజాగా వాటి ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్.. 3 రాష్ట్రాల మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

తొలుత హోస్పేట్‌లోని ఐఆర్‌బీ గెస్ట్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా ముగ్గురు సీఎంలు, కేంద్రమంత్రితో సమావేశం అయ్యారు. ఆ తర్వాత తుంగభద్ర డ్యామ్ వద్దకు వెళ్లి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ముగ్గురు ముఖ్యమంత్రులతో కలిపి వరుసగా 17, 18, (మిగతా 2లో...)

# తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ షురూ



## ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చు

## అక్టోబర్ 1న తుదిజాబితా...

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల సంఘం గురువారం ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇంటింటికీ బూత్ లెవెల్ అధికారులు (బీఎల్వోలు) పర్యటించబోతున్నారు. జులై 24 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే జరగనుంది. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 35,985 పోలింగ్ బూత్‌ల పరిధిలోని 3.38 కోట్ల మంది ఓటర్లకు వీరు ఎన్యూమరేషన్ పత్రాలు ఇస్తారు. ముసాయిదా జాబితా జులై 31న ప్రచురిస్తారు. అనంతరం జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు పిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరిస్తారు. జులై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు సందేహాలపై నోటీసులు ఇచ్చి అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటిస్తారు.

అయితే ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు తెలుసుకోవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. ఇందులో అతి ముఖ్యమైనది ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల్లో తమ పాత ఓట్లను లింక్ చేసుకునేందుకు (ఎన్యూమరేషన్) ఓటర్లకు అవకాశం ఉంటుంది. గత లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఓటు వేసిన వారి ఓటర్ కార్డుల వివరాల ఆధారంగా బీఎల్వోలు ఇంటింటికీ వచ్చి ఎన్యుమరేషన్ ఫారాలు ఇస్తారు. ఒక్కో ఓటరుకు రెండు కాపీలు ఇస్తారు. ఈ రెండింటినీ నింపిన తర్వాత తిరిగి బీఎల్వోలు వచ్చి అందులో ఒక దాన్ని తీసుకుంటారు. అలాగే రెండో ఫారంపై సంతకం చేసి అది తమకు అందినట్లుగా ధృవీకరిస్తారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా దీన్ని చూపించవచ్చు. ఇలా ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్న తర్వాత అందులో వివరాల ఆధారంగా జాబితా తయారు చేస్తారు.

(మిగతా 2లో...)




# మోడీ కేబినెట్ ప్రక్షాళనకు రెడీ!

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** కేంద్ర కేబినెట్ ప్రక్షాళనపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారం నిజమేనని తేలిపోయింది. కేంద్ర కేబినెట్లో మార్పులు చేర్పులకు ప్రధాని మోడీ రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తగా కేబినెట్లో చేరే మంత్రులు, అలాగే చోటు కోల్పోయే మంత్రుల వివరాలను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపినట్టు సమాచారం. ఇవాళ హోంమంత్రి అమిత్ షా ఈ జాబితాను ప్రధాని మోడీకి తీసుకెళ్లి అందించినట్లు తెలుస్తోంది. అలాగే కేబినెట్ ప్రక్షాళన తేదీని కూడా ఖరారు చేసినట్లు సమాచారం. ప్రధాని మోదీ రాష్ట్రపతిని కలిసిన రెండు రోజుల తర్వాత అమిత్ షా సమావేశం జరిగింది. బీజేపీ కొందరు మంత్రులను రాజ్యసభకు తిరిగి నామినేట్ చేయకపోవడం, మరికొందరికి వారి రాష్ట్రాల్లో కీలకమైన సంస్థాగత బాధ్యతలు అప్పగించడం వంటి పరిణామాల నేపథ్యంలో కేబినెట్ ప్రక్షాళన తప్పదని తేలిపోయింది.

(మిగతా 2లో...)

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త



## విద్యుత్ శాఖలో ఉద్యోగాలు..

## 629 ఏఈఈ పోస్టులకు నోటిఫికేషన్

## జులై 27 వరకు దరఖాస్తులు

**పీపుల్స్‌డైరీ–అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు చంద్రబాబు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే 629 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగాలను భర్తీ చేసేందుకు తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంధన వనరుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఈ 629 ఏఈఈ ఉద్యోగాలు.. పలు విభాగాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 27వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

ఈ మొత్తం 629 ఖాళీల్లో.. ట్రాన్స్‌కోలో 200 పోస్టులు, జెన్‌కోలో 100 పోస్టులు, (మిగతా 2లో)

# ప్రైవేట్ కాలేజీలకు హైకోర్టులో ఊరట



**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టులో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. విద్యార్థుల నుంచి ఫీజుల వసూళ్లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 9 లోని మార్గదర్శకాలపై హైకోర్టు స్టే విధిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతోపాటు.. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దంటూ సర్కార్ తీసుకొచ్చిన జీవో 9పై ధర్మాసనం తీవ్రంగా మండిపడింది. వచ్చే మంగళవారం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

జీవో నంబర్ 9ని సవాల్ చేస్తూ ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు .. రాష్ట్ర ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా.. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దంటే యాజమాన్యాలు ప్రైవేటు కాలేజీలను ఎలా నడుపుతారని నిలదీసింది. అదే సమయంలో రాష్ట్రంలో (మిగతా 2లో...)

# కల్తీ ముఠాపై ఉక్కుపాదం మోపరా?





పాల తెలుపులో నమ్మకం కనిపిస్తుంది... పెరుగు చిక్కదనంలో ఆరోగ్యం దాగి ఉంటుంది... కానీ ఆ తెలుపు వెనుక కెమికల్ చీకటి ఉంటే, ఆ చిక్కదనం వెనుక విషపు వల ఉంటే... ప్రజల గుండెల్లో మిగిలేది భయం మాత్రమే. కిడ్నీలు కరిగిపోతే బాధ ఎవరిది? క్యాన్సర్ నీడ వెంటాడితే కన్నీరు ఎవరిది? నిశ్శబ్దంగా చూస్తున్న అధికారులారా, ఈ మౌనం కూడా ఒక నేరమే... ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన చేతులు, చర్యలతో ముందుకు రావాల్సిన సమయం ఇదే.

**పీపుల్స్‌డైరీ–కోదాడ :**

- కోదాడలో కల్తీ కలకలం... ▸ కెమికల్స్‌తో పాలు... గమ్ముతో పెరుగు తయారీ!
- పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రమాదమే.. ▸ కల్తీ పాలతో కోట్ల వ్యాపారం..
- అధికార యంత్రాంగం మౌనం ▸ దందాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వారికి సహకరిస్తున్న అధికారులపై శాఖాపరమైన విచారణ చేపట్టాలి
- నిరంతరం తనిఖీలు నిర్వహించి, నాణ్యతా పరీక్షలు జరపాలి
- డిమాండ్ చేస్తున్న పట్టణవాసులు

2వ పేజీలో..

# కల్తీ ముఠాపై ఉక్కుపాదం మోపరా..?

**పీపుల్స్‌డైరీ–కోదాడ :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే కోదాడ కేంద్రంగా ఇటీవల షాకింగ్ స్కామ్ తాజాగా వెలుగులోకి వచ్చినా అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. స్వచ్ఛమైన పాల పేరుతో.. పాలలో ప్రమాదకరమైన కెమికల్స్, మిల్క్ పౌడర్ కలుపుతూ.. చిక్కటి పెరుగు కోసం 'గమ్ము' (రసాయన జిగురు) మిక్సింగ్ చేస్తున్న ముఠా గుట్టు రట్టు అయింది. ఈ కల్తీ దందాకు సంబంధించిన వార్త స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పట్టణ పరిధిలో ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. పాలలో రసాయనాలు (కెమికల్స్), గమ్ము కలిపి కల్తీ పెరుగు, పాలు తయారు చేస్తున్న భాగోతం వెలుగులోకి వచ్చినప్పటికీ.. స్థానిక అధికారులు నిఘా పెట్టడంలో పూర్తిగా విఫలం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల కనుసన్నల్లోనే, వారి అండదండలతోనే ఈ అక్రమ దందా నడుస్తోందన్న ఆరోపణలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం రోజూ వేలాది మంది వినియోగించే పాలు,



పెరుగులో రసాయనాలు, హానికరమైన పదార్థాలు కలపడం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంది. ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ, పోలీస్, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

**దందా ఎలా సాగుతోంది?**

బ్రాండ్ల పేరుతో మోసం : ప్రముఖ మిల్క్ బ్రాండ్ల పేర్లను వాడుకుంటూ, ఎలాంటి అనుమతులు, లైసెన్స్‌లు ఏమీ లేకుండానే.. మార్కెట్‌లో మంచి పేరున్న ప్రముఖ డైరీ కంపెనీల పేర్లను, లోగోలను యథేచ్ఛగా ముద్రించి తదితర ప్రాంతాల్లో ఈ నకిలీ పాల వ్యాపారం యథేచ్ఛగా సాగుతోందని ఆరోపణలు వస్తున్నాయి.

**హానికరమైన పదార్థాలు:** పాలు, పెరుగు చిక్కగా, రుచిగా కనిపించడం కోసం కెమికల్స్‌తో పాటు గమ్మును వాడుతున్నారు.

ఇలాంటి కల్తీ పాలు, పెరుగు తీసుకోవడం వల్ల మూత్రపిండాలు (కిడ్నీలు) దెబ్బతినడం, జీర్ణకోశ సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

**నిల్వ సామర్థ్యం:** ఈ రసాయనాలు వాడటం వల్ల పెరుగు త్వరగా పాడవకుండా ఎక్కువ కాలం ఉన్నట్లు భ్రమ కల్పిస్తున్నారు.

**ఆందోళన కలిగిస్తున్న అంశాలు**

కోదాడలోని బాలాజీ నగర్ తదితర ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని ఈ అక్రమ వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నట్లు సమాచారం. చిన్న పిల్లలు, వృద్ధులు అని చూడకుండా కల్తీ ఆహారాన్ని అంటగడుతుండటంతో ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోంది. క్యాన్సర్, కిడ్నీ సమస్యలు, జీర్ణకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**అధికారుల మౌనం ఎందుకు?**

ఈ తరహా అక్రమాలు జరుగుతున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కల్తీ కేంద్రాలపై దాడులు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వినియోగదారుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికార యంత్రాంగం, ఆహార భద్రతా అధికారులు తక్షణమే స్పందించి, కల్తీ కేంద్రాలపై దాడులు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వివాదాలతో అందరికీ నష్టం

(మొదటి పేజీ తరువాయి)

19, 20వ క్రస్ట్ గేట్లను ప్రారంభించారు. ఆ తర్వాత గుర్తుగా ఒక శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ క్రమంలోనే డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేతులు కలిపి అభివాదం చేస్తూ గ్రూప్ ఫొటో దిగారు.

2024 వానాకాలంలో ఆగస్ట్ నెలలో వచ్చిన వరద ప్రవాహానికి తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ.. కొత్త గేట్లను అమర్చాలని సూచించింది. ఈ క్రమంలోనే రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన కన్నడ సీఎం డీకే శివకుమార్.. ముగ్గురు ముఖ్యమంత్రులం కలిసి చరిత్ర సృష్టిస్తామని తేల్చి చెప్పారు.

ఆ తర్వాత మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. తుంగభద్ర డ్యామ్ క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ దక్షిణాది జలవనరుల చరిత్రలో ఒక అపూర్వ ఘట్టమని అభివర్ణించారు. ఈ గేట్ల పునరుద్ధరణ పనులు కేవలం ఓ టెక్నికల్ విజయం మాత్రమే కాదని.. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక 3 రాష్ట్రాల కరువు జిల్లాల సమస్యల పరిష్కారానికి కీలక అడుగు అని పేర్కొన్నారు. ఏపీలోని కర్నూలు, అనంతపురం సీమ జిల్లాల రైతులతోపాటు.. తెలంగాణలోని పాలమూరు ప్రజల వలసల బాధలు, అక్కడి పరిస్థితులపై తనకు పూర్తిగా అవగాహన ఉందని తెలిపారు. ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలను పరిష్కరించుకోకపోవడం వల్లే విలువైన జలాలు వృథాగా సముద్రం పాలు అవుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ క్రమంలోనే అంతరాష్ట్ర జల వివాదాలపైనా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల మధ్య పంచాయతీలు వద్దని.. కేవలం రైతుల శ్రేయస్సు కోసం సమస్యల పరిష్కారమే కావాలని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య నీటి వివాదంలో చర్చలు ఒక కొలిక్కిరావడం శుభపరిణామం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తుంగభద్ర నదీ ఒడ్డున జరిగిన ఈ చర్చలు త్వరలోనే కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యలకు కూడా ఒక శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తాయని తాను బలంగా నమ్ముతున్నానని వెల్లడించారు.

ఆ తర్వాత రైతుల హక్కుల గురించి ప్రస్తావించిన రేవంత్ రెడ్డి.. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి తెలంగాణ రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన 10 టీఎంసీల నీరు ఇంకా రావడం లేదని ప్రస్తావించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) కింద ఉన్న తెలంగాణ రైతులకు కచ్చితంగా న్యాయం కావాలని తాము కోరుతున్నామని.. ఈ విషయంలో కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వివాదాలు పక్కనబెట్టి పరస్పరం సహకారంతో ముందుకు సాగితేనే 3 రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని పిలుపునిచ్చారు.





# భారత్‌లో అమెజాన్ భారీ పెట్టుబడులు

- **2030 వరకు రూ. 4.53 లక్షల కోట్లు పెట్టేందుకు రెడీ**
- **అమెజాన్ సీఈఓ కీలక ప్రకటన**

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** ప్రముఖ ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్, భారత్‌లో తన వ్యాపార కార్యకలాపాలను భారీగా విస్తరిం చేందుకు సిద్ధమైంది. ప్రధానితో భేటీ వేళ అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ ఈ ప్రకటన చేసారు. 2026 నుంచి 2030 మధ్య కాలంలో భారత్‌లో ఏకంగా 48 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 4.53 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విస్తరించడానికి 2030 నాటికి అదనంగా 13 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఆండీ జెస్సీ తెలిపారు. దీంతో కేవలం ఏఐ, క్లౌడ్ రంగంలోనే అమెజాన్ మొత్తం పెట్టుబడి 21 బిలియన్ డాలర్లను దాటనుంది. ఈ పెట్టుబడుల ద్వారా ముంబై, హైదరాబాద్‌లలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) డేటా సెంటర్ల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నారు. ఇది స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలకు కస్టమ్ ఏఐ చిప్స్, సురక్షిత క్లౌడ్ టెక్నాలజీలు, డెవలపర్ టూల్స్‌ను అందుబాటులోకి తెస్తుంది. తద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయవచ్చని కంపెనీ పేర్కొంది.

రానున్న కాలంలో 3.8 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతు అదే విధంగా ఈ పెట్టుబడి పై ఆండీ జెస్సీ కీలక అంశాలను వెల్లడించారు.." దశాబ్దం క్రితం భారత్‌లోకి అడుగుపెట్టాం. అప్పటి నుంచి ఈ–కామర్స్, ఏఐ, క్లౌడ్ వ్యాపారాల్లో అద్భుతమైన వృద్ధిని చూస్తున్నాం. ప్రధాని మోదీ దార్శనికత అయిన 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు కట్టుబడి ఉన్నాం. భారత్ వృద్ధి ప్రస్థానంలో దీర్ఘకాలిక భాగస్వామిగా కొనసాగుతాం" అని స్పష్టం చేశారు. ఈ కొత్త పెట్టుబడులతో కలిపి 2010 నుంచి 2030 వరకు భారత్‌లో అమెజాన్ పెట్టిన మొత్తం పెట్టుబడుల విలువ 88 బిలియన్ డాలర్లకు పైగా చేరుకోనుంది. రానున్న కాలంలో 3.8 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతు ఇవ్వడం, 80 బిలియన్ డాలర్ల సంచిత ఎగుమతులు సాధించడం, 15 మిలియన్ల చిన్న వ్యాపారాలకు ఏఐ ప్రయోజనాలు అందించడం, 4 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ విద్యను అందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు సంస్థ వివరించింది.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త..

(మొదటి పేజీ తరువాయి)

ఈపీడీసీఎల్‌లో 135 పోస్టులు, ఎస్పీడీసీఎల్‌లో 134 పోస్టులు, సీపీడీసీఎల్‌లో 60 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు.. బీఈ, బీటెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. బీటెక్, బీఈల్లో ఎలక్ట్రికల్, సివిల్, టెలికాం, మెకానికల్ విభాగాల్లో పూర్తి చేసినవారు అర్హులని పేర్కొన్నారు.

ఈ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు.. పరీక్ష సిలబస్, అభ్యర్థుల వయోపరిమితి వంటి నిబంధనలను రానున్న 2, 3 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పారదర్శక పద్ధతిలో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేస్తూ.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు.

**సంస్థల వారీగా ఖాళీల వివరాలు**

ఏపీట్రాన్స్‌కో–200 పోస్టులు,
ఏపీజెన్‌కో -100 పోస్టులు,
ఏపీఈపీడీసీఎల్–135 పోస్టులు,
ఏపీఎస్పీడీసీఎల్–134 పోస్టులు,
ఏపీసీపీడీసీఎల్–60 పోస్టులు.

ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో కలిపి ఏపీజెన్‌కో 80 పోస్టులు.. సివిల్ విభాగంలో 20 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో 167 ఎలక్ట్రికల్, 23 సివిల్, 10 టెలికాం పోస్టులు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు ఈ పోస్టులకు అప్లై చేసుకుని ఉద్యోగాలు సాధించాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆకాంక్షించారు.






# తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ షురూ

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు ఆన్‌లైన్‌లో ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు వీలుంది. ఎన్నికల సంఘం అధికారిక యాప్ ఈసీఐ నెట్ ను ఫోన్లో డౌన్ లోడ్ చేసుకోవాలి. అలాగే ఈసీఐ ఓటర్స్ వెబ్ సైట్ ఉంటుంది. ఇందులోకి వెళ్లి కూడా ఎన్యుమరేషన్ చేసుకోవచ్చు. ఇందుకు గాను యాప్ లేదా వెబ్ సైట్లో 2002 ఓటర్ల జాబితా సవరణ ఆప్షన్ ను ఎంచుకోవాలి. అందులోకి వెళ్లిన తర్వాత అప్పట్లో ఓటు వేసిన రాష్ట్రం, అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ బూత్, పేరు వంటి వివరాలు ఎంటర్ చేస్తే మీ వివరాలు కనిపిస్తాయి. ఈ వివరాలను ప్రస్తుత ఎన్యుమరేషన్ ఆప్షన్ లోకి వెళ్లి ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

ఆధార్ కార్డులోనూ, ప్రస్తుత ఓటర్ ఐడీలోనూ పేరు స్పెల్లింగ్ తో సహా ఒకేలా ఉంటే ఆన్ లైన్ లో ఈ–సైన్ ద్వారా ఆథరైజేషన్ పూర్తవుతుంది. దీంతో ఓటరు పని పూర్తవుతుంది. మిగతా పని ఎన్నికల అధికారులు చూసుకుంటారు. ఆధార్, ఓటర్ ఐడీలో పేర్లు వేరేగా ఉంటే మాత్రం బీఎల్వో ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలి. ఎన్యుమరేషన్ కోసం సమర్పించిన వివరాలు తేడా వస్తే మాత్రం ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్ని సమర్పించి కూడా ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు.

# మోడీ కేబినెట్ ప్రక్షాళనకు రెడీ!

(మొదటి పేజీ తరువాయి)



ఇప్పుడు రాష్ట్రపతిని వరుసగా ప్రధాని మోడీ, అమిత్ షా కలవడంతో ఈ ఊహాగానాలు నిజమవుతున్నాయి. అమిత్ షాతో భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి భవన్ ట్వీట్ చేసింది. కేరళకు చెందిన సీనియర్ బీజేపీ నేత జార్జ్ కురియన్, తన రాజ్యసభ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో తాజాగా మంత్రిమండలి బాధ్యతల నుంచి తప్పుకున్నారు. 65 ఏళ్ల కురియన్ మైనారిటీ వ్యవహారాల శాఖతో పాటు మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖల సహాయ మంత్రిగా వ్యవహరించారు. జూన్ 21తో ఎగువ సభ (రాజ్యసభ)లో పదవీకాలం ముగిసిన కురియన్‌ను తిరిగి నామినేట్ చేయకూడదని బీజేపీ నిర్ణయించింది. అలాగే జూన్ 21తో రాజ్యసభ పదవీకాలం ముగిసిన రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్‌ను కూడా బీజేపీ ఎగువ సభకు తిరిగి నామినేట్ చేయలేదు. ఆగస్టు 2024 నుండి రాజస్థాన్ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సింగ్, ప్రస్తుతం ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# ప్రైవేట్ కాలేజీలకు హైకోర్టులో ఊరట



(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. బడ్జెట్ సమావేశాలు కూడా అయిపోయాయని.. ఇంకా పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో కాలేజీలను నడపడం కష్టంగా మారిందని.. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి వేతనాలు చెల్లించడం కూడా కాలేజీలకు భారంగా మారిందని హైకోర్టు పేర్కొంది.

ఈ క్రమంలోనే ప్రైవేటు కాలేజీలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను ఎప్పటి లోగా చెల్లిస్తారో చెప్పారని హైకోర్టు ఆదేశించింది. ఈ ఏడాది ఆగస్ట్ 15వ తేదీ లోపు అన్ని బకాయిలను క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫు వాదనలు వినిపించిన లాయర్ హైకోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రైవేటు కాలేజీల తరఫు వాదనలు వినిపిస్తున్న లాయర్.. ఆగస్టు 15వ తేదీ లోపు బకాయిలు మొత్తం క్లియర్ చేస్తే.. ఆరోజే తాము దాఖలు చేసిన పిటిషన్లను వెనక్కి తీసుకుంటామని హైకోర్టుకు విన్నవించారు.

ఇక ఈ వ్యవహారంలో పలువురు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు తీవ్రంగా నలిగిపోతున్నారని విద్యార్థుల తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ పెండింగ్ బకాయిల ద్వారా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోర్టును కోరారు. ఈ ఏడాది కొత్తగా కాలేజీల్లో చేరే విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని.. విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.

# ఫోన్ ఇన్ ద్వారా ఉన్నత విద్య ప్రవేశాలు..అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**భూపాలపల్లి జూన్ 25 పీపుల్స్ డైరీ :** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచనల మేరకు, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పదవ తరగతి పూర్తి చేసిన బాలికల ఉన్నత విద్యా ప్రవేశాలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక "ఫోన్-ఇన్ కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినుల తల్లిదండ్రులకు నేరుగా ఫోన్ చేసి, బాలికలు జిల్లాలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరేలా అవగాహన కల్పించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, కోర్సులు, సౌకర్యాల గురించి వివరించి తల్లిదండ్రులు మరియు విద్యార్థి నులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేం దుకు ప్రేరేపించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, చిట్యాల మండలానికి చెందిన గీతాంజలి అనే విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి, విద్యార్థిని ఆసక్తి, అభిరుచులను తెలుసుకున్నారు. ఆమె కోరుకున్న మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (మీూ) కోర్సులో ప్రవేశం కల్పించేందుకు మహదేవ్‌పూర్ కేజీబీవీలో అడ్మిషన్ ఇవ్వాలని సంబంధిత ప్రత్యేక అధికారిని ఆదేశించారు. అలాగే గత విద్యా సంవత్సరంలో కేజీబీవీ భూపాలపల్లిలో పదవ తరగతి పూర్తి చేసిన రమ్య అనే విద్యార్థిని ఆసక్తిని పరిగణనలోకి తీసుకొని, ఆమె కోరుకున్న సీఈసీ గ్రూపులో మొగుళ్లపల్లి కేజీబీవీలో ప్రవేశం కల్పించారు. ఫోన్-ఇన్ కార్యక్రమం ద్వారా గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి ఇప్పటివరకు ఏ కోర్సులోనూ చేరని బాలికల తల్లిదండ్రులతో సంప్రదించి, విద్యార్థినులు తమ అభిరుచికి అనుగుణంగా ఉన్నత విద్యను కొనసాగించేలా ప్రోత్సహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు మరియు విద్యార్థినులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించి కళాశాలల్లో చేరేలా అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ గారు మాట్లాడుతూ, భూపాల పల్లి జిల్లాలోని మహదేవ్‌పూర్ కేజీబీవీ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (మీూ) కోర్సును నూతనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థినులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కేజీబీవీ టేకుమట్ల, కాటారం మరియు గణపురం పాఠశాలల్లో ఎంపీసీ (వీూజ) మరియు బైపీసీ (దీఊజ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేజీబీవీ చిట్యాల, భూపాలపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి, మల్హర్‌రావు, మహాముత్తారం మరియు పలిమెల మండలాల్లోని కేజీబీవీ పాఠశాలల్లో సీఈసీ (జజుజ) మరియు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (వీూంఐ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కేజీబీవీలో ఒక్కో కోర్సుకు తరగతికి 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులు తమ ఆసక్తి, అభిరుచి మరియు భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకొని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం మరియు ఇతర సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి గారు, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజేందర్ గారు మరియు సంబంధిత సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నమోదు శాతాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

# అస్సై దూల హారతి..మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

- గ్రామాల్లో పీర్ల పండుగ సందడి..
- నేడు పీర్ల జాతర..

**రేగొండ జూన్ 25 పీపుల్స్ డైరీ..**రేగొండ : అస్సై.. దూల హారతి అంటూ గ్రామాల్లో పీర్ల పండుగ సందడి మొదలైంది. మొహర్రం సందర్భంగా గ్రామాల్లో పీర్లను నిలబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుల, మతాలకతీతంగా హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే ఈ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు సైతం స్వగ్రామాలకు చేరుకుని వేడుకల్లో పాల్గొంటున్నారు.



యువత అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

## అలావా ఆటే ప్రత్యేక ఆకర్షణ.

పీర్ల పండుగలో అలావా ఆట ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. పెద్ద కట్టెలతో వెలిగించిన అలావా చుట్టూ తిరుగుతూ పాటలు పాడటం ఆనవాయితీ. మూడురోజుల పాటు రాత్రి వేళల్లో గ్రామస్థులు అలావా ఆడుతుండగా,

## షర్బత్ పంపిణీ సంప్రదాయం..

మొహర్రం సందర్భంగా ఇమామ్ హుస్సేన్ స్మరణార్థం గ్రామాల్లో షర్బత్ పంపిణీ చేస్తున్నారు. కర్బలా ఘటనలో దాహంతో అలమటించిన పరిస్థితి మరెవరికి రాకూడదనే భావనతో ఈ సంప్రదాయం కొనసాగుతోంది. పీర్ల వద్ద, ప్రధాన వీధుల్లో షర్బత్ అందజేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

## రేపు పీర్ల ఊరేగింపు..

పండుగకు వారంరోజుల ముందే పీర్లను నిలబెట్టి ప్రతిరోజూ అలావా ఆటలు నిర్వహిస్తున్నారు. మొహర్రం రోజున గ్రామమంతా పీర్లతో ఊరేగింపు చేపడతారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 26న పీర్ల పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రేగొండ ఉమ్మడి మండలం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో పీర్ల జాతర అత్యంత వైభవంగ కొనసాగనుంది నేటి నుండి ప్రారంభించిన జాతర ముడు రోజుల పాటు జరుగుతుంది.. జాతర జవత్ లో చాలా మంది మహిళలు తమ పిల్లల ఆరోగ్య దృష్ట్యా పీర్లను దర్శించుకుని మొక్కుకుంటారు.. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది, విద్య అభివృద్ధి చెందుతుంది అని ప్రగాఢ నమ్మకం..

# (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**భూపాలపల్లి జూన్ 25 పీపుల్స్ డైరీ :**ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీ, 4వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు సమర్పించిన ఫారాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలను భాగస్వామ్యం చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి రోజు చెత్త సేకరణ వాహనాల ద్వారా చాటింపు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య జీపీఓ కిరణ్, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ డివిజన్‌లో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

- మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ

**మేడ్చల్, జూన్ 25(పీపుల్స్ డైరీ) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ డివిజన్‌లో మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని ప్రాథమిక బాలికల పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ స్ఫూర్తితో మహిళల గౌరవం, సంక్షేమం కోసం ఇందిరమ్మ పేరుతో చీరలను అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని వెల్లడించారు. కార్యక్రమ ంలో వందలాది మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయగా, మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు స్వప్న, బాలమణి, జయమ్మ, అనిత, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, కాంగ్రెస్ నాయకులు కుత్తడి నర్సింగ్ రావు, పెగుడ శ్యాంరావ్, చెవిటి అవినాష్, మహమ్మద్ అమీర్, అష్రఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# రేషనలైజేషన్ సర్దుబాటు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలి

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు M.A. ఖాద్రీ

**శంకరపట్నం : జూన్ : 25 పీపుల్స్ డైరీ:** ప్రభుత్వ పాఠశాలల కుదింపు ఉపాధ్యాయుల రేషనలైజేషన్ సర్దుబాటు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వీ.ూ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో, ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికొక టీచర్ను నియమించి బలోపేతం చేయాల్సిన అవసరం పాఠశాలల కుదింపు, ఉపాధ్యాయుల రేషనలైజేషన్ యోచనలో ప్రభుత్వం ఉండడం సరికాదని అన్నారు. జనగణన రెండో ఫేజ్ విధుల్లో ఆటంకం కలగకుండా ఉపాధ్యాయులు వచ్చే ఫిబ్రవరిలో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉచిత విద్య దూరం అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడిప్పుడే పాఠశాలల్లో అడ్మిషన్లు అవుతుండగా విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలల ఎంపికలో ఉండగా ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదని వచ్చే నెలలో చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాను ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, పీఆర్సీ నివేదిక తెప్పించి వెంటనే చర్చలకు పిలిచి మెరుగైన ఫిట్మెంట్తో అమలు చేయాలని పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు ఇవ్వాలని ఆయన అన్నారు.



# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**ఏటూరు నాగారం జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ఇందిరమ్మ ఇంటి కల సాకారం. లబ్ధిదారుల ఆనందం. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, శివపురం సర్పంచ్ దబ్బ సరోజన మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించిన ప్రజలు. ఏటూరునాగారం మండలశీలోని గోగుపల్లి గ్రామంలో సుంకర్ సంధ్యారాణి సుధాకర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందిన కుటుంబం గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సొంతింటి కల నెరవేర్చిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబెర్ వసంత శ్రీనివాస్, శివపురం సర్పంచ్ దబ్బ సరోజన గ్రామ పంచాయతీ కార్యదర్శి గోగు శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్,వార్డ్ మెంబెర్ ఉమ్మగాని రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, దుబ్బాక రాకేష్ రెడ్డి, ధనసరి సుగుణ, లక్ష్మన్న, ఈ సం బిక్షపతి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

## బిల్లులు లేకుంటే కఠిన చర్యలు-ఎస్సై సోమేశ్వర్,ఏవో కుమార్ రాజా



**ఆళ్ళపల్లి జూన్ 25(పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని ఆళ్లపల్లి మరియు మర్కోడు గ్రామంలో విత్తన షాపులని గురువారం నాడు స్థానిక ఎస్సై సోమేశ్వర్ ,ఏవో కుమార్ రాజా తనిఖీ చేశారు ఎస్సై సోమేశ్వర్ విత్తన ప్యాకెట్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ ను చెక్ చేసి ఆ లాట్ నెంబర్ సరి అయినదా కాదా అని గమనించారు మరియు కల్తీ విత్తనములు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడును అని చెప్పారు వ్యవసాయ అధికారి కుమార్ రాజా విత్తనాలు అమ్మిన రైతులకు కచ్చితంగా బిల్ ఇవ్వాల్సిందిగా డీలర్లకు సూచించారు,

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి

## ఘనంగా శాలువలతో సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సైదాపూర్ జూన్ 25 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద సైదాపూర్ మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన చాడ కొండాల్ రెడ్డి గారిని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఉప సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు,ప్రజాప్రతినిధులు,వివిధ విభాగాల మండల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,సోషల్ మీడియా,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పీర్ల సంబురాలు



**కోహెడ జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** బస్వాపూర్ లో మొహర్రం పర్వదినం సందర్భంగా పీర్ల వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. తరతరాలుగా వస్తున్న ఈ పండుగను కులమతాలకు అతీతంగా గ్రామస్తులు జరుపుకుంటున్నారు. డప్పు చప్పుళ్లు, పూనకాల మధ్య పీర్ల ఊరేగింపులు గ్రామ వీధుల్లో సాగుతూ భక్తి, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి. తీగలకుంటపల్లిలో కూడా పీర్ల పండుగ వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్నాయి.

## నీటి సరఫరా పునరుద్ధరణ.



**కోహెడ జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలోని నల్లాల బావి మోటార్ 3 రోజుల క్రితం పాడైపోవడంతో కాలనీల నివాసితులు నీటి సరఫరా లేక ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను గుర్తించిన పంచాయతీ పాలకవర్గం.. సర్పంచ్ లింగం, కార్యదర్శి రేఖ పర్యవేక్షణలో వెంటనే మ-రమ్మతులు చేయించింది. దీంతో 1, 2, 4, 5, 6 కాలనీల వాసులకు నీటి సమస్య తీరింది. సకాలంలో స్పందించి నీటి కష్టాలు తీర్చినందుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన..

### జమ్మికుంట పట్టణ వైశ్య సంఘం సభ్యులు...




**జమ్మికుంట. జూన్ 25పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణ పరిధిలో పట్టణంలో ఉన్నటువంటి వైశ్య సంఘం భవన నిర్మాణం కోసం పట్టణ పరిధిలో ఒక ఎకరం భూమి ప్రభుత్వం కేటాయించిన జీవోను మరియు అందుకు సంబంధించిన నిర్మాణం కోసం 50 లక్షలు కేటాయించినా జీవో కాపీని మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కి అందించిన వైశ్య సంఘం నాయకులు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ అభివృదిలో ముఖ్యులు వైశ్య కుటుంబ సభ్యులు మీరు ఇచ్చినటువంటి జీవో కాపీలను రెండు రోజుల్లో సంబంధిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందించి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు లేంకలపల్లి శరత్, గర్రేపెల్లి వెంకన్న,యాంసాని సమ్మయ్య,యంసాని సురేష్,నందయ్య,కృష్ణమూర్తి,అత్యుత్,రమేష్,వినయ్,శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రారంభం...



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జోన్ 25 :** హుస్నాబాద్ పట్టణంలో ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం ను పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ టి. మల్లి కార్జున్ అధికారికంగా ప్రార ంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు ఓటరు జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు సవరణలు తదితర అవసరమైన మార్పుల కోసం నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజా స్వా మ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.

## టేకుర్తి మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు

**ఇల్లంతకుంట జూన్ 25 పీపుల్స్ డైరీ :** స్థానిక ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి (2026 - 27) ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 27 మరియు 29 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని పాఠశాల ప్రిన్సిపల్ డి.అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన సీట్లకు ఇల్లందకుంట, జమ్మికుంట మండలాలలోని ఆసక్తిగల విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో పాఠశాలకు హాజరై ఆఫ్ లైన్ ద్వారా అడ్మిషన్ తీసుకోవాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విశాలమైన తరగతి గదులలో, డిజిటల్ బోర్డుల ద్వారా విద్యా బోధన ఉంటుందన్నారు. ఆధునిక వసతులతో కూడిన సైన్స్ ల్యాబులు ఉన్నాయని, తొమ్మిది, పదవ తరగతి మరియు ఇంటర్ చదివే బాలికలకు హాస్టల్ వసతి ఉ ందన్నారు. విశాలమైన ఆట మైదానం, ఒకేషనల్ కోర్సులు కలవని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్



**హుజూరాబాద్, జూన్ 25, (పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్‌రావు పట్టణంలోని పలు వార్డుల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారం భోత్సవ కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా లబ్ధిదా రులకు శుభాకాంక్షలు తెలియ జేసిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, టౌ న్ అధ్యక్షుడు తిరుపతి, కౌన్సిలర్లు శ్రీలేఖ, ఇల్లందుల సమ్మయ్య, మొగిలి, మున్సిపల్ ఏఈ నరేష్, హౌసింగ్ ఏఈ రోజా, వార్డు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ సిద్దిపేట జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షునిగా నునావత్ మోహన్ నాయక్ నియామకం



**అక్కన్నపేట , జూన్ 25, (పీపుల్స్ డైరీ ) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆదేశాల మేరకు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సూచన మేరకు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశానుసారం రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు నేనావత్ రవికుమార్ సిద్దిపేట జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షునిగా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన నునావత్ మోహన్ నాయక్ ని నియమించారు.ఈ నియామకం పట్ల అక్కన్నపేట మండల బీజేపీ శాఖ మరియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మోహన్ నాయక్ మాట్లాడు తూ....తనకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, అలాగే ఈ నియామకానికి సహకరించిన కేంద్ర సహాయ మంత్రి ు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ కి,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డికి మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డికి మరియు ఇతర ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో గిరిజన మోర్చాతో పాటు బీజేపీ బలోపేతానికి మరియు విస్తరణకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అక్కన్నపేట బిజెపి మండల నాయకులు అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్,మడక రవికుమార్, ఉ పసర్పంచ్ అర్జున్ నాయక్, మాజీ సర్పంచ్లు మాలోత్ రాజ్ కుమార్,చందపోయిన కుమార్,మాజీ ఉపసర్పంచ్ వేముల ప్రసాద్, మహిళా మోర్చా నాయకులు మెడ బోయిన స్వరూప స్వామి, కుంట సప్నారెడ్డి, జన్నారం కళ్యాన్ విష్ణు, కొండ్ల సంజీవరెడ్డి,రైనా నాయక్, పల్లె ప్రభాకర్ రెడ్డి, బొంకూరి రజనీకాంత్,జంగాపల్లి శివకుమార్, తదితరులు పాల్గొని శాలువతో సత్కరించి మిఠాయి తినిపించడం జరిగింది.

## బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

### హలో బీసీ - చలో భువనగిరి పోస్టర్ ఆవిష్కరణ



**హుస్నాబాద్, జూన్ 25, (పీపుల్స్ డైరీ ) :** వచ్చే నెల జులై ఐదవ (5) తేదీ సాయంత్రం హలో బీసీ - చలో భువనగిరి గోడ పోస్టర్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం కన్వీనర్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, లక్ష్మి ఫోటో స్టూడియో యాదగిరి మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బీసీ సామాజిక వర్గ సమస్య లపై నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఎమ్మెల్సీ, బీసీ నాయకులు తీన్మార్ మల్లన్న అధ్యక్షత వహిం చడం జరుగుతుంది. దేశంలో 140, కోట్ల మంది జనాభా ఉంటే బీసీ లు 65% ఉన్నారు. ఎస్సీ , ఎస్టి, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు రిజర్వేషన్లు ఉన్నాయి. రాజ్యాంగం రాసు కుని 79 సంవత్సరాలు గడిచిన ఈ దేశాన్ని ఏలిన పాలకులు బీసీ ల కు రిజర్వేషన్లు ఇవ్వకుండా దుర్మా ర్గమైన పరిపాలన చేసాయి. ప్రస్తుతం జనాభా దామాషా ప్రకారం మోడీ ప్రభుత్వం బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో కల్పించాలని బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ, బిఎస్పి పార్టీ కొన్ని ప్రాంతీయ పార్టీలు కోరడం జరుగుతుంది. బిసి అని చెప్పుకునే మోడీ న్యాయం చేయడం లో తీవ్రంగా విఫలం కావడం జరిగింది. బిసి సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి 10 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలి. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ రంగాలలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి. క్రిమిలేయర్ పరిమితి 15, లక్షలు రూపాయలకు పెంచాలి. ఇలా ఎన్నో సమస్యలకు బిసి సింహ గర్జన బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హుస్నా బాద్ నుండి బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరడం జరుగుతుంది.

## మాజీ సర్పంచ్ సంపత్ మృతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయొద్దు

- మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనవసర ఆరోపణలు మానుకోవాలి..వెన్న రాజు
- హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
- శవ రాజకీయాలు మానుకోవాలి-బంక చందు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 25 :** హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మహమ్మదాపూర్ మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ మృతి నేపథ్యంలో కొందరు రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేస్తున్న ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ మృతి దురదృష్టకర సంఘటన అని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. అయితే ఈ విషాద ఘటనను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ఉ పయోగించుకోవడం సరైంది కాదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని, అలాంటి నాయకుడిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం బా ధ ్ య తా రా వి ా త్ య వ ం ని విమర్శించారు.మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టించినప్పటికీ సర్పంచులకు రావాల్సిన బిల్లులను సకాలంలో చెల్లించలేదని ఆరోపించారు. అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపుపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి, అర్హులైన వారికి నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారు. పిట్టల సంపత్ మృతి విషయం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయనకు సంబంధించిన బిల్లులు, అలాగే ఇతర మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారని వెల్లడించారు. అయితే కొందరు నాయకులు సంపత్ శవయాత్రను రాజకీయ వేదికగా మార్చుకొని మంత్రి పొన్నం ప్రభాకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం, బురద జల్లే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన నాయకులు విషాద ఘటనలను రాజకీయ ప్రయోజనాలకు వాడు కోవడం తగదన్నారు. కుటుంబానికి న్యాయం చేయడంపై దృష్టి పెట్టాల్సింది పోయి రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొ న్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక కొందరు పరాయి నాయకులు ఉద్దేశపూర్వకంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇకపై ఇలాంటి నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు కొనసాగితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుగంటి బాలయ్య, రిక్కల రాజిరెడ్డి, వేల్పుల సంపత్, భూక్య రమేష్ నాయక్, సంఘ శ్రీధర్, గాలిపల్లి శ్రీనివాస్, బెజ్జంకి బాబు, మామిడి తిరుపతి, గాజుల చంద్రయ్య, పంపర సంపత్, కాటం శ్రీనివాస్, లావుడియా తిరుపతి నాయక్, కొడముంజ మహేందర్,తాళ్లపల్లి రణధీర్ గౌడ్, కార్యకర్తలు, గ్రామ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హలో బీసీ -చలో భువనగిరి పోస్టర్ ఆవిష్కరణ



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 25 :** వచ్చే నెల జూలై 5 న నిర్వహించనున్న "హలో బీసీ -- చలో భువనగిరి" కార్యక్రమానికి సంబంధించిన గోడ పోస్టర్‌ను హుస్నాబాద్ లో నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, లక్ష్మీ ఫోటో స్టూడియో యాదగిరి మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గాల హక్కులు, సమస్యలు, రిజర్వేషన్ల అంశాలపై అవగాహన కల్పించేందుకు "హలో బీసీ -చలో భువనగిరి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మెల్సీ, బీసీ నాయకుడు తీన్మార్ మల్లన్న అధ్యక్షత వహించనున్నట్లు పేర్కొన్నారు.దేశంలో సుమారు 140 కోట్ల జనాభాలో బీసీలు 65 శాతానికి పైగా ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రిజర్వేషన్లు అమలులో ఉ ండగా, బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల కోసం ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, క్రిమిలేయర్ పరిమితిని రూ.15 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిర్వహించనున్న బీసీ సింహగర్జన బహిరంగ సభకు హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి బీసీ ప్రజలు, యువత, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: ఎస్.ఐ. దివ్య




**భీమదేవరపల్లి జూన్ 25:(పీపుల్స్ డైరీ ):** యువతను,సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై దివ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా, గురువారం వంగర గ్రామ పంచాయతీ ఆవరణలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. దివ్య మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా,వారి కుటుంబాలను, దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందన్నారు.విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాల వైపు సాగాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్,ఇంచార్జి ఉపసర్పంచ్ మారం సతీష్ ,పంచాయతీ కార్యదర్శి సతీష్ ,వార్డు సభ్యులు,గజ్జెల రమేష్,శ్రీ రామోజు మొండయ్య,మిడిదొడ్డి తిరుపతి,కండె శారద,బత్తిని రజిత,రామారావు స్వరూప, కాల్వ అంజలి, రఘునాయకుల మహేష్, పోలీస్ సిబ్బంది యాదగిరి, సిఐ లు కమల,కవిత, ఏ ఎన్ ఎం స్వరూప, అంగన్వాడీ కార్యకర్తలు మమత,పద్మ,ఆశా కార్యకర్తలు కండె సునీత,గజ్జెల పద్మ,ఫీల్డ్ అసిస్టెంట్ రజిత,నాయకులు గజ్జెల రాజయ్య, స్థానిక యువత,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 25 :** హుస్నాబాద్‌లో వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమం భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గోదాం గడ్డ హనుమాన్ ఆలయ ఆవరణలో దాతల సహకారంతో ఒక బెంచీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలకు రెండు ఫస్ట్ ఎయిడ్ కిట్లు, 20 శాలువాలు అందజేయడంతో పాటు మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. గోమాత కాటన్ మిల్ ఆవరణలోని గోవులకు పశుగ్రాసం పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రక్తదాతల వివరాలు, అత్యవసర ఫోన్ నంబర్లతో కూడిన పోస్టర్లను జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రేణుకుంట్ల శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ చింత రాజేంద్ర ప్రసాద్, గంప కృష్ణమూర్తి, మాంకాల శ్రీనివాస్, జోన్ చైర్మన్ నూక సంపత్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, వనిత క్లబ్ అధ్యక్షురాలు చొల్లేటి లత, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి మమత, కోశాధికారి మల్యాల రాధిక తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్‌లో వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమం భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గోదాం గడ్డ హనుమాన్ ఆలయ ఆవరణలో దాతల సహకారంతో ఒక బెంచీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలకు రెండు ఫస్ట్ ఎయిడ్ కిట్లు, 20 శాలువాలు అందజేయడంతో పాటు మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. గోమాత కాటన్ మిల్ ఆవరణలోని గోవులకు పశుగ్రాసం పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రక్తదాతల వివరాలు, అత్యవసర ఫోన్ నంబర్లతో కూడిన పోస్టర్లను జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రేణుకుంట్ల శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ చింత రాజేంద్ర ప్రసాద్, గంప కృష్ణ మూర్తి, మాంకాల శ్రీనివాస్, జోన్ చైర్మన్ నూక సంపత్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, వనిత క్లబ్ అధ్యక్షురాలు చొల్లేటి లత, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి మమత, కోశాధికారి మల్యాల రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జారీ చేసిన జీవోలకు అనుగుణంగా పనులు ప్రారంభించాలి

- జీ ఓ లు సరే అభివృద్ధి ఎక్కడ
- బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి జూన్ 25 ( పీపుల్స్ డైరీ ) :** మండల అభివృద్ధి పేరుతో వరుసగా జీవోలు జారీ అవుతున్నప్పటికీ వాటికి సంబంధించిన పనులు మాత్రం ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని బి జె పి మండల అధ్యక్షుడు మంత్రి శ్రీకాంత్ యాదవ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు . నెలకొక జీవో విడుదలవుతున్నా క్షేత్రస్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. జారీ చేసిన ప్రధాన జీవోలు మంజూరైన నిధుల వివరాలు వివరించారు . ప్రస్తుతం సెరికల్చర్ భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనం నిర్మాణం కోసం రూ.3.25 కోట్లు (325 లక్షలు) మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ( కూడా )నిధులతో మడిపల్లె రోడ్డు నుంచి దేవన్నపేట క్రాస్ వరకు 100 అడుగుల రహదారి నిర్మాణానికి రూ.13 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదలైంది. నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం రూ.1.02 కోట్లు (102 లక్షలు) మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో తరచూ ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని 13 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం సుమారు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు వ్యయంతో పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అను మతులు ఇచ్చింది. ఈ జీవోలు విడుదలైన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు పాలాభిషేకాలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారని ప్రజలు గుర్తు చేస్తున్నారు. అలాగే 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం సీపీఐ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా కొద్ది రోజుల్లోనే జీవో మంజూరు కావడంతో కృతజ్ఞత సమావేశాలు నిర్వహించారని గుర్తు చేశారు. హుస్నాబాద్



నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జారీ చేయించిన జీవోలకు సంబంధించిన అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కనిపించేలా చేయాలనిఆయన కోరారు.

# రాజ్యాధికార సమరభేరికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలి

- జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు షోహెబ్ అహ్మద్ ఖాన్ కి రాజ్యాధికార సమరభేరి ఆహ్వాన పత్రిక అందజేత

**కరీంనగర్ జూన్ 25 పీపుల్స్ డైరీ :** జులై 05న భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి బహిరంగ సభకు సంబంధించి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా కరీంనగర్ లోని జమాతే ఇస్లామీ హింద్ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు షోహెబ్ అహ్మద్ ఖాన్ ని, కమిటీ సభ్యులను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యాధికార సమరభేరి సభ లక్ష్యాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల రాజకీయ సాధికారత, సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ చేస్తున్న ఉద్యమం గురించి వివరించారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడు



తూ, సమాజంలోని అణగారిన వర్గాలకు రాజకీయ అధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ఐక్యత తోనే సామాజిక న్యాయం సాధ్యమ వుతుందని పేర్కొన్నారు. జులై 05న భువనగిరిలో నిర్వహించే రాజ్యాధికార సమరభేరి సభ బహుజన వర్గాల ఆశయాలను ప్రతిబింబించే చారిత్రాత్మక సభగా నిలుస్తుందని, అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, మైనారిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్షత్ బిన్ అలీ, మహిళా ప్రధాన కార్యదర్శి ఇశ్రత్ శావాలి, నాయకులు మహబూబ్ అలీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ పూర్ లో ముద్ద వ్యాధి నివారణ శిబిరం



**ఎల్కతుర్తి జూన్ 25 ( పీపుల్స్ డైరీ ) :** ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలోని సబ్ సెంటర్‌లో గురువారం పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత ముద్ద వ్యాధి (లూణ) నిరోధక టీకాల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి కె. లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ పి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని పాడి పశువులకు ఉచితంగా ఎల్ఎస్‌డీ నిరోధక టీకాలు వేస్తున్నామని తెలిపారు. టీకాలు వేసిన అనంతరం వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రతి పశువుకు సంబంధించి డిజిటల్ రికార్డులను రూపొందిస్తున్నామని చెప్పారు. ముద్ద వ్యాధి సోకకుండా రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం పశుసంపద సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆర్థికాభివృద్ధిలో పశు సంపద కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. టీకాల ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టి పశువుల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. సర్పంచ్ కె. లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు టీకాలు వేయిం చాలని కోరారు. పశుసంపద ఆరోగ్యంగా ఉంటే రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌వో సతీష్, జేఈవో రజిత, రాకేష్ రెడ్డి, ఎల్ఎస్ఏలు, గోపాలమిత్రలు, రైతు సోదరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో పశువులకు టీకాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు.

# గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం-మెట్ పల్లి సీఐ సురేష్ బాబు

**మెట్ పల్లి జూన్ 25:(పీపుల్స్ డైరీ) :** పిల్లల భవిష్యత్తుపై తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూ పించి, వారు ఎలాంటి కార్య కలాపాల్లో పాల్గొంటున్నారో ఎప్పటికప్పుడు గమనించాలని మెట్‌పల్లి సిఐ సురేష్ బాబు సూచించారు. గురువారం విలేకరులతో మాట్లా డుతూ ఇటీవల కొంతమం ది యువత వివిధ రకాల మత్తు పదార్థాలకు బానిస లై తమ ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చే శారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాల విని యోగం యువతను ఉన్నత లక్ష్యాల సాధనకు దూరం చే స్తోందని అన్నారు. పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు, వారి రోజువారీ అలవాట్లు ఎలా ఉన్నాయనే విషయా లను తల్లిదండ్రులు గమని స్తూ, అవసరమైన మార్గద ర్శకత్వం అందించాలని సూ చించారు. గంజాయి వ్యస నం కారణంగా రేపటి యువత నిర్వీర్యం అయ్యే ప్రమా దం ఉందని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సీఐ సు రేష్ బాబు పిలుపునిచ్చా రు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం క లిసి యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన బా ధ్యత ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా గంజాయి రవా ణా, విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అ నుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రా ష్ట్రవ్యాప్తంగా గంజాయిని పూర్తిగా నిర్మూలించినప్పు డే యువతకు సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవు తుందని అన్నారు. గంజా యి నియంత్రణ కోసం పో లీసు శాఖ ప్రత్యేకంగా ఈగి ల్ టీమ్‌ను ఏర్పాటు చేసి ని ఘా చర్యలను ముమ్మరం చేసిందని సిఐ సురేష్ బాబు తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకా రం ఎంతో అవసరమని ఆ




యన పేర్కొన్నారు.

# హుజూరాబాద్‌లో విషాదం.. వ్యక్తి ఆత్మహత్య



**హుజూరాబాద్, జూన్ 25 (పీపుల్స్ డైలీ) :** హుజూరాబాద్ పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పోచమ్మవాడకు చెందిన పంజాల బిచ్చపతి గౌడ్ (48) కొంతకాలంగా మానసిక అస్వస్థతతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆయన తరచూ కుటుంబ సభ్యులతో ఆందోళనకరమైన మాటలు మాట్లాడేవారని సమాచారం. బుధవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన బిచ్చపతి గౌడ్, పట్టణంలోని రంగనాయకుల గుట్ట సమీపంలోని శ్మశానవాటిక వద్ద ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య పంజాల శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు స్థానికులను కలచివేశాయి.

# ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) పై అవగాహన కార్యక్రమం



**ఎల్కతుర్తి జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) -- 2026 కార్యక్రమంపై గ్రామంలో అవగాహన ర్యాలీ మరియు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చేర్పులు మరియు తొలగింపులకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామస్థులు కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రాముఖ్యతను వివరించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకమని అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

## మరోకరి గాయాలు పరిస్థితి విషమం



**రేగొండ జూన్ 25 పీపుల్స్ డైరీ :** బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందాగ మరొకరికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. ఈ సంఘటన దమ్మన్న పేట క్రాస్ వద్దా చోటు చేసుకుంది. రేగొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రేగొండ, గోరికొత్తపల్లి మండలంలోని చెన్నపూర్ గ్రామానికి చెందిన ఒన్నాల మొగిలి(60) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రోజు రూపిరెడ్డి పల్లి గ్రామంలో తన బంధువుల వివాహానికి భార్య సరోజనతో హాజరై తిరుమలగిరి గ్రామంలో తన మామ ఆరోగ్యం బాగోలేదని చూసేందుకు వెళుతున్నా క్రమంలో అతివేగంగా వచ్చిన కారు టీవీస్ ఎక్సెల్ బైక్ ను వెనక నుండి డీ కొట్టడంతో ఇద్దరికి భార్యకు భర్తకు తీవ్రంగా గాయాలు అయ్యాయి కాగా గాయలైన ఇద్దరినీ 108 ద్వారా పరకాల హాస్పిటల్ తరలించే క్రమంలో ఒన్నాల మొగిలి మార్గ మధ్యలో మృతి చెందాడు. గాయలైన మొగిలి భార్య సరోజన ను పరకాల ప్రయివేట్ హాస్పిటల్ లో చేర్పించి చికత్స అందిస్తున్నారు.. కాగా ఆమె పరిస్థితి కూడా విషమంగా ఉందన్నారు.. సమాచారం అందుకున్న రేగొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు..

# పల్స్ పోలియో పై అవగాహనా



**భీమదేవరపల్లి జూన్ 25 (పీపుల్స్ డైరీ ):** ఆదివారం (28వ తేదీ ) పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు వంగర గ్రామ పంచాయతీ కార్యాలయం లో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.ఐ. దివ్య మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. "రెండు చుక్కలు -- నిండు ప్రాణాలకు" అనే నినాదంతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రహ్మాన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ తమ సమీపంలోని పోలియో బూత్ కేంద్రాలకు వెళ్లి, 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శిని మార్చాలి

**ఎంపీడీఓ కు ముస్తఫాపూర్ పాలకవర్గం వినతి పత్రం**



**భీమదేవరపల్లి జూన్ 25(పీపుల్స్ డైరీ ) :** భీమదేవర పల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న ను వెంటనే మార్చాలని కోరుతూ గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత,వార్డు సభ్యులు గురువారం భీమదేవరపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ కార్యదర్శి నరేందర్ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, విధులకు సక్రమంగా హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆయన తీరు వల్ల గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని, పాలకవర్గ నిర్ణయాలను ఏమాత్రం ఖాతరు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని,కావున ఆయనను తక్షణమే విధులనుంచి తొలగించి, గ్రామానికి మరొక సమర్థుడైన కార్యదర్శిని నియమించాలని వారు ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ముస్తాఫాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విజయ డైరీ వంగర గ్రామ పాల కేంద్రం అధ్యక్షుడిగా ఇల్లందుల సదయ్య



**భీమదేవరపల్లి జూన్ 25 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం (కరీంనగర్) పరిధిలోని విజయ డైరీ వంగర గ్రామ పాల కేంద్రం నూతన అధ్యక్షుడిగా ఇల్లందుల సదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఇల్లందుల సదయ్య మాట్లాడుతూ... పాలకేంద్రం సభ్యుల సంక్షేమానికి, వారి ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాడి రైతుల సమస్యల పరిష్కారానికి,పాల కేంద్రం పురోగతికి అందరి సహకారంతో ముందుకెళ్తానని ఆయన పేర్కొన్నారు.సదయ్య అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల పాలకేంద్రం సభ్యులు, స్థానిక పాడి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటింటి సర్వే కు సహకరించాలి



**మెట్ పల్లి జూన్ 25:(పీపుల్స్ డైరీ) :** మెట్‌పల్లి మున్సిపల్ పరి ధిలోని 25వ వార్డులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దరఖాస్తు ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబ డింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలార పు లింబాద్రి,25వ వార్డు కౌ న్సిలర్ అస్ర ఫర్హీన్ జావిద్, మరియు 25వ వార్డు బి ఎల్ ఓ ఎం. పద్మ కలిసి వా ర్డు ప్రజలకు స్వయంగా ఫా రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరికీ పారద ర్శకంగా నిర్వహిస్తున్నట్లు తె లిపారు. ప్రజలందరూ ఈ ద రఖాస్తులను సరిగ్గా పూర్తి చే సి సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. ఈ కార్యక్ర మంలో 25వ వార్డ్ కౌన్సిల ర్ ,మరియు బి ఎల్ ఓ, ర మణ, ఆనంద్ ,వాజిత్, సు దర్శన్ గౌడ్ ,పద్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా..**



**ఏటూరు నాగారం జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** మంత్రి ధనసరి అనసూయ సీతక్క సీతక్క గారి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం మండల కేంద్రంలోని 14 మంది లబ్ధిదారులకు మొత్తం ₹5,85,000/ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క సీతక్క గురువారం పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ఈ సహాయం గొప్ప ఊరటనిచ్చింది పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని మంత్రి సీతక్క అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సహాయం ఎన్నో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతోందన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతూ, సంక్షేమ పాలనతో ప్రతి ఇంటికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓ యువతా మత్తును వదులు... భవితను గెలువు



- **డ్రగ్స్ బారిన పడుతున్న యువతపై ఆందోళన...**
- **'సే నో టు డ్రగ్స్... సే యెస్ టు లైఫ్' నినాదంతో అవగాహన అవసరం**

నేటి యువతలో డ్రగ్స్, గంజాయి, ఆల్కహాల్, సిగరెట్లు వంటి మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సరదాగా ప్రారంభమయ్యే అలవాట్లు క్రమంగా వ్యసనాలుగా మారి యువత భవిష్యత్తును చీకటిమయం చేస్తున్నాయని సామాజిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. స్నేహితుల ఒత్తిడి, మానసిక ఒత్తిడి, ప్రేమ విఫలాలు, సోషల్ మీడియా ప్రభావం వంటి కారణాలతో యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారు. మొదట సిగరెట్, మద్యం నుంచి ప్రారంభమయ్యే అలవాటు గంజాయి, ఎల్ఎస్డీ, ఎండీఎంఏ, కొకైన్ వంటి ప్రమాదకర డ్రగ్స్ వరకు చేరుతోందని పేర్కొంటున్నారు.

**పెరుగుతున్న నేరాలు.. విచ్ఛిన్నమవుతున్న కుటుంబాలు**

మత్తుకు బానిసైన యువతలో ప్రవర్తనా మార్పులు, కోపం, నిరాశ, ఒంటరితనం, ఆత్మహత్యా ఆలోచనలు పెరుగుతున్నాయి. డ్రగ్స్ కోసం డబ్బులు సమకూర్చుకునేందుకు కొందరు దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లు, ఇతర నేరాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయి.

**తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**

పిల్లల్లో అకస్మాత్తుగా ప్రవర్తన మార్పులు, చదువులో వెనుకబడటం, ఎక్కువ సమయం ఒంటరిగా గడపడం, కళ్లు ఎర్రబడటం, ఆకలి-నిద్రలో మార్పులు వంటి లక్షణాలను గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు.

అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలి...

యువతను మత్తు బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం, పోలీసులు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యా సంస్థల్లో యాంటీ-డ్రగ్ క్లబ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, వ్యసనానికి గురైన వారికి కౌన్సెలింగ్, డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా పునరావాసం కల్పించాలని సూచిస్తున్నారు.

**యువతకు పిలుపు...**

యువత తమ సమయాన్ని విద్య, ఉపాధి, క్రీడలు, సంగీతం, సామాజిక సేవ వంటి సృజనాత్మక కార్యక్రమాలకు కేటాయించి లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. 'మత్తును వదులు... భవితను గెలువు', 'సే నో టు డ్రగ్స్... సే యెస్ టు లైఫ్' అనే నినాదాలను ఆచరణలో పెట్టి మత్తురహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతున్నారు.

## ఉప సర్పంచుల మహాధర్నా.. పాల్గొన్న హుజూరాబాద్ మండల ఉప సర్పంచులు



**హుజూరాబాద్ ప్రతినిధి, జూన్ 25, (పీపుల్స్ డైరీ) :**తెలంగాణలో ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన "హలో ఉప సర్పంచ్ -- చలో హైదరాబాద్" మహాధర్నాలో హుజూరాబాద్ మండలానికి చెందిన ఉప సర్పం చులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హుజూరాబాద్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో మండలం లోని సుమారు 20 గ్రామాల ఉప సర్పం చులు ఈ ధర్నాకు హాజరయ్యారు. సర్పంచుల ఫోరం, ఉప సర్పంచుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సర్పంచులు, ఉప సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచులు తమ ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఉ ప సర్పంచులకు సంబంధించిన చెక్ పవర్ రద్దు నిర్ణ యాన్ని ఉపసంహరించుకోవాలని, గ్రామ పంచాయతీ ల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉప సర్పంచుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత, చెక్ పవర్ రద్దు వంటి అంశాలపై సర్పంచుల ఫోరం, జేఏసీ గత కొంత కాలంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు నాయకులు తెలిపారు. తెలంగాణలో ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భం గా వారు కోరారు.

# జూలై 2న హైదరాబాద్‌లో ఉద్యమకారుల భూపోరాటం

- **ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**
- **తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్‌లో భారీ బహిరంగ సభ**
- **ఉద్యమకారులకు 250 గజాల భూమి, నెలకు రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలి**
- **టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి**



**గజ్వేల్ జూన్ 25:** తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ పిలుపు మేరకు జూలై 2వ తేదీన హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించబోయే "ఉద్యమకారుల భూ పోరాట" బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, అమ-రవీరుల కుటుంబాలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ భవాని వేముల, శివశంకర్ ప్రజాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పుష్కర కాలం అవుతున్నా, గత ప్రభుత్వం గానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ ఉ ద్యమకారులను మోసపూరిత హామీలతో మభ్యపెడుతూనే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తిన ఎగిసిన కెరటంలా నిలిచిన కవితమ్మకు ఉద్యమకారుల గోస, బాధలు పూర్తిగా తెలుసన్నారు. అందుకే తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రకటించిన రోజునే మొదటి అంశంగా ఉ ద్యమకారులకు న్యాయం చేస్తామని అక్క గర్వంగా ప్రకటించారని గుర్తుచేశారు. ఆ మొదటి ధ్యేయ సాధన కోసమే ఈ రోజు భూ పోరాటానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల భూమి దక్కి తీరాలని, సీనియర్ సిటిజన్లయిన ఉద్యమకారులకు నెలకు రూ.25,000 పెన్షన్ అందించాలని, అమరవీరుల కుటుంబాలకు రూ.1 కోటి ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు, వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో గద్దెనెక్కిందని, కనీసం తెలంగాణ ఉ ద్యమకారులకు ఐడీ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని వారు విమర్శించారు. 'కేకే కమిటీ' పేరుతో కాలయాపన చేస్తూ ఉద్యమకారులను మోసం చేస్తున్నారని, అందుకే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నామ ని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి, కవిత, ఎడ్ల నర్సింలు మాజీ ఎంపీటీసీ, నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, చందు, ప్రసాద్, నర్సింలు, నరేష్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీకార హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు



**తూప్రాన్, జూన్ 25:**హత్య ప్రతికార హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వివరించారు. చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన యాట శ్రీధర్ తుపాకుల శోభ కుటుంబంతో ఆటో కిస్తీల విషయంలో వివాదాలు ఉండేవి వివాదాల కారణంగా మీరు వర్గాల మధ్య ప్రతీకారం పెరిగి యాట శ్రీధర్ను చేగుంట మండలం అనంతసాగర్ సమీపంలో హత్యకు గురయ్యారు. ఈనెల 22న శ్రీధర్ హత్యకు గురికావడంతో శోభ, ప్రభు వారి కుటుంబ సభ్యుల కారమని భావించి కక్ష పెంచుకున్నారు. శ్రీధర్ శవాన్ని తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శ్రీధరాత్యకు ప్రభు కుటుంబ సభ్యులే కాలమని ప్రభు కుటుంబ సభ్యుల కారణమని భావించి కక్షపెంచుకున్నారు శ్రీధర్ శవాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన రాత్రి 11 గంటలకు నిందితులు యాటకిషన్, దిడ్డికాడ లింగం, యాట లక్ష్మణ్ లు రావణ పోయిన యాదగిరిని తూప్రాన్ నర్సాపూర్ చౌరస్తాలో గల గోల్డెన్ హోటల్లో ఉ న్న యాదగిరిని కొట్టి ఆటోలో కొప్పులపల్లి డ్యాం వద్దకు తీసుకెళ్లి నీ కుమారుడు ప్రభువు మా కుమారుడు శ్రీధర్ను చంపా దంటు యాదగిరి పై బండరాయితో కొట్టి మెడకు తాడు కట్టి డ్యాములో పడ వేశారని డీఎస్పీ వివరించారు. సూరారం గ్రామానికి చెందిన యాటకిషన్, దిడ్డి కాడి లింగం, యాట లక్ష్మణ్ లు ఆటోను తీసుకురావడానికి కుప్పులపల్లి డ్యాం వైపు వెళ్తుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించామని నేరం అంగీకరించారని, మొబైల్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు చెప్పారు. శ్రీధర్ హత్య కేసులో 9 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో తూప్రాన్ సిఐ వెంకట్ రాజు గౌడ్, తూప్రాన్ ఎస్ఐ గంగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**పరకాల జూన్ 25 :** ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడంతో పాటు, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా కీలకమని, ప్రతి ఓటరికి తన హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యమని తెలిపారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. అనంతరం మండలంలోని చౌల్లపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దాం

**వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.ప్రదీప్**







**పీపుల్స్‌డైరీ-మామునూరు :** నేడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి ఏ.ప్రదీప్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ బి.సి. వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మామునూరులో మాదకద్రవ్యాల నిర్మూలన – అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "గంజాయి లేని సమాజాన్ని సిద్ధం చేయాలని గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి, న్యాయ సేవాధికార సంస్థలు విస్తృతంగా సదస్సులు నిర్వహించి, యువతను చైతన్య పరుస్తున్నాయి అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లయితే సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేయాలని సూచించారు. యువత మాదకద్ర వ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుంది. మత్తు పదార్థాలు రకరకాల రూపంలో ఉంటాయని, వీటి వినియోగం సరదాగా మొదలయ్యి, క్రమంగా వ్యసనంలా మారి, చివరకు జీవితాన్ని నాశనం చేస్తుంది అని తెలిపారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతారు, మత్తుపదార్థాలు లేనిదే తమ దైనందిన చర్యలు కూడా చేయలేకపోయే స్థాయికి దిగజారతారని తెలిపారు. మత్తు పదార్థాలు సేవించడం హానికరం, చట్టరీత్యా నేరమని తెలిపారు.



మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వలన సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల్లాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులచే "డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామంటూ" ప్రతిజ్ఞలు చేయించారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు గానీ, 1933 కి గానీ సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ రాధా శివపురం, పోలీసు అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ వై.మనోహర్ రెడ్డి, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులు మత్తు పదార్థాలకు
# దూరంగా ఉండాలి

- అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి
- అకంపాలెంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం





**దమ్మపేట, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అకంపాలెం గ్రామంలోని టీజీటీడబ్ల్యూఆర్‌డీసీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు రాజేష్ కుమార్, బాలస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ స్పందన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్య, క్రీడలు, క్రమశిక్షణ మరియు మంచి అలవాట్ల ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించి జీవితంలో విజయవంతులు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అలాగే మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడినిగా వైద్యం రాజగోపాల్

- ఘనంగా 29వ వార్షికోత్సవం, నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం
- మాతృభాష పరిరక్షణకు లయన్స్ క్లబ్ తోడ్పడాలి
- తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొ.కూరపాటి వెంకటనారాయణ



**పీపుల్స్‌డైరీ-హనుమకొండ :** అంతర్జాతీయ సేవా సంస్థ అయిన లయన్స్ క్లబ్.. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి నిర్వహిస్తున్న "క్వెస్ట్" కార్యక్రమాలతో పాటు, మాతృభాష అయిన తెలుగు భాషా వికాసానికి కూడా తమ వంతు తోడ్పాటు అందించాలని తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి హనుమకొండ లయన్స్ భవన్‌లో థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ 29వ వార్షికోత్సవం, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార (ఇన్‌స్టాలేషన్) వేడుకలు కనులపండువగా జరిగాయి. క్లబ్ అధ్యక్షుడు పరికిపండ్ల వేణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆంగ్ల భాషా వ్యామోహంలో పడి మాతృభాషను విస్మరించడం సరికాదని, తెలుగు భాషా పరిరక్షణకు లయన్స్ ప్రతినిధులు సహకరించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు, లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకొచ్చి అవసరార్థులను ఆదుకుంటే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో 320ఎఫ్ జిల్లా నూతన గవర్నర్‌గా ఎన్నికైన నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలోని 80 క్లబ్బుల నూతన సారధులు ఎంతో ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒకరితో ఒకరు పోటీ పడాలని పిలుపునిచ్చారు. సమయపాలన, ప్రణాళికాబద్ధమైన సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలన్నారు. మరో ముఖ్య అతిథి, ఎల్ సీఐఎఫ్ మల్టిపుల్ కోఆర్డినేటర్ కె.హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. విపత్తులు, ఆపద సమయాల్లో ఆదుకునేందుకు ఎల్‌సిఐఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని, ఈ జిల్లాలోని అన్ని క్లబ్బులు సేవాభావంతో ఎల్‌సిఐఎఫ్‌కు నిధులు అందించాలని కోరారు. ప్రస్తుత గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ.. ఈ నెల 28న 'అవార్డ్స్ నైట్' నిర్వహిస్తున్నామని, భిన్న రంగాలలో విశేష సేవలందించిన లయన్స్ సభ్యులకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.

**నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**

వచ్చే లయనిస్టిక్ సంవత్సరానికి గాను థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షుడిగా వైద్యం రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా గంజి నరహరి, కోశాధికారిగా మార్త పాపయ్య, నూతన కార్యవర్గ సభ్యులచే మొదటి ఉప గవర్నర్ లయన్ హరికిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. "నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని, లయన్స్ అంతర్జాతీయ సంస్థ ద్వారా సేవ చేసే అవకాశం కల్పించిన సభ్యులందరికీ ధన్యవాదాలు. క్లబ్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు నిర్వహించి సంస్థ ఔన్నత్యాన్ని మరింత పెంచుతాను." అని నూతన అధ్యక్షుడు వైద్యం రాజగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీజీలు డాక్టర్ సుధాకర్ రెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, కన్నా పరశు రాములు, లక్ష్మీ నరసింహారావు, డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఎస్వీడీజీ రేపూరి రమణారెడ్డి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఇన్‌స్టాలేషన్ చైర్మన్ తాళ్లపెల్లి సురేష్ గౌడ్ స్వాగతం పలకగా.. కో-చైర్మన్ రాచర్ల రాజేష్, పాము శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, జనగామ అంజిరెడ్డి, పి. వేణుమాధవ్ రావు, టి. నరేందర్, దడిగల రమేష్, మదన్ మోహన్, చిర్ర ఉపేందర్, డాక్టర్ చిర్రా రాజు, బొద్దున వెంకటేశ్వర్లు, ఆర్‌సి ఉరుగొండ రాజేందర్, తాడూరి రేణుక, జోన్ చైర్మన్ డాక్టర్ వైద్యం గౌతమ్, దుస్స శివశంకర్, శారద, నాగమణి, గ్యాట్ లీడర్స్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ప్రతినిధులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## 4వ బెటాలియన్‌లో 'వైల్డ్ సురక్ష'పై అవగాహన కార్యక్రమం





**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** 4వ బెటాలియన్ లో వన్యప్రాణుల సంరక్షణ, పరిశోధన రంగంనికి చెందిన 'సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్' (సిడబ్ల్యూఎస్ ) సంస్థ ఆధ్వర్యంలో 'వైల్డ్ సురక్ష' పేరుతో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమాండెంట్ కె.బాలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రామిండ్ల తిరుపతి వన్యప్రాణుల పట్ల అవగాహన కల్పించి వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై సిబ్బందికి దిశానిర్దేశం చేసారు. వన్యప్రాణుల ప్రవర్తన, వాటివల్ల మానవాళికి తలెత్తే సంఘర్షణలు, వన్యప్రాణుల వేట మరియు అక్రమ రవాణా వంటి కీలక అంశాలపై సిబ్బందికి సమగ్రంగా వివరణ ఇచ్చారు. వన్యప్రాణుల సంరక్షణలో కేవలం అటవి శాఖ అధికారులే కాకుండా, భద్రతా సిబ్బంది మరియు ప్రజల బాధ్యత ఎంతో కీలకమని చెప్పారు. ముఖ్యంగా పులి, చిరుతపులి, ఎలుగుబంటి వంటి క్రూర మృగాలు అకస్మాత్తుగా ఎదురైనప్పుడు ప్రాణాపాయం కలగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్యేశించి అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ.... ప్రత్యేక పోలీసులు రూరల్ ప్రాంతాలలో, అటవీ ప్రాంతాలకు సమీప ప్రాంతాల్లో విధులు నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమం ద్వారా మనం వన్య ప్రాణుల పట్ల చాలా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని, వైల్డ్ సురక్ష లో తెలిపిన అంశాలు ప్రతి ఒక్కరికి ఉపయోగంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జె.రాజేందర్, ఆర్ఐలు రవి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కృష్ణ, అధికారులు, సురక్ష ట్రైనర్ త్రివేణి, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కానుక

**పీపుల్స్‌డైరీ- హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమాపై బ్యాంకర్లతో ప్రభుత్వం ఎంఓయూలను కుదుర్చుకుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో 16 బ్యాంకులతో ప్రమాద బీమా ఒప్పందాలు జరిగాయి. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులకు ప్రమాద బీమాను మొదట సింగరేణిలో ప్రారంభించామనని.. ఇప్పుడు అదే తరహాలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ అమలు చేస్తున్నామని తెలిపారు. పోయిన ప్రాణాన్ని తెచ్చివ్వలేము కానీ.. ఆర్థికంగా ఆదుకుని బాసటగా నిలవాలన్నదే తమ ఉద్దేశం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అలాగే ఉద్యోగులందరికీ ఇన్సూరెన్స్ ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా ఉద్యోగులు ఇన్సూరెన్స్ ప్రయోజనాలు పొందేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. సంస్థ లేదా ప్రభుత్వం కోసం కష్టపడేవారికి అండగా ఉండాల్సిన బాధ్యత యజమానిదేనని ఈ మేరకు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక ఈ పథకం కింద ఉద్యోగులు, కార్మికులకు గరిష్టంగా రూ. కోటి వరకు ప్రమాద బీమా అందించనున్నట్లు పేర్కొన్నారు.

ఇప్పటికే సింగరేణి సంస్థకు చెందిన దాదాపు 45 మంది కార్మికులకు ఈ ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింపజేశామని వెల్లడించారు. అలాగే ఇకపై ఉద్యోగులు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమష్టిగా పనిచేయాలని.. రోజుకు ఒక గంట అదనంగా పనిచేయాలని కోరారు. అలాగే తనను గుంపుమేస్త్రీ అని చాలామంది అవహేళన చేశారని, అయినా తాను బాధపడనని అన్నారు. ఈ గుంపంతా తనదేనని స్పష్టం చేశారు. తాను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినవాడినేనని.. హోదా, పదవులు మారినా, ప్రజలతో తనకున్న అనుబంధం మాత్రం మారదని తెలిపారు. తనకు రేవంతన్న అని పిలిపించుకోవడమే అత్యంత ఆనందాన్ని ఇస్తుందని భావోద్వేగం అయ్యారు.

# గొప్ప శ్రమజీవి, కర్తవ్య నిష్ట కలిగిన వ్యక్తి మండల రాములు

**కురుమ రామిరెడ్డి స్మారక సభలో ప్రముఖులు**

**వరంగల్ జూన్ 25 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలోని రంగశాయిపేట ఉర్సు రోడ్డులో గల గ్రాండ్ సిటీ ప్యాలెస్‌లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివంగత మండల రాములు (కురుమ రామిరెడ్డి) స్మారక సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ మాట్లాడుతూ దివంగత మండల రాములు గొప్ప శ్రమజీవులు, కర్తవ్యనిష్ఠ కలిగిన వ్యక్తులని కొనియాడారు. మండల రాములు వరంగల్‌లోని ఆజంజాహీ మిల్స్‌లో ఎంతో నిబద్ధతతో సేవలందించి 1991 సంవత్సరంలో పదవీ విరమణ పొందారని తెలిపారు. ఆయన శ్రమకు ఎప్పుడూ వెనుకాడకుండా నిజాయితీతో జీవించారని పేర్కొన్నారు. మరణానంతరం నేత్రదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

బీసీ మేధావుల తెలంగాణ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు మాట్లాడుతూ మండల రాములు బీసీ కురుమ సమాజానికి ఆదర్శప్రాయ వ్యక్తి అని అన్నారు. కష్టపడి పనిచేస్తేనే కుటుంబానికి జీవనోపాధి కల్పించవచ్చనే నమ్మకంతో జీవించారని పేర్కొన్నారు. నేత్రదానం ద్వారా ఆయన సమాజానికి గొప్ప సందేశాన్ని అందించారని, ప్రజలు కూడా అవయవ దానంపై చైతన్యం పెంపొందించుకొని ముందుకు రావాలని కోరారు. తెలంగాణ శాసనసభ ఉపాధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ మండల రాములు ఆజంజాహీ మిల్స్‌లో అంకితభావంతో పనిచేసిన కార్మికుడని, జీవితాంతం కష్టపడి పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయనకు తన వ్యక్తిగతంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు రామగుండం 2 ఏరియా ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ జిగురు రవీందర్ మాట్లాడుతూ రాములు గారు రంగసాయిపేట ఉర్సు కరీమాబాద్ తిమ్మాపూర్ తదితర ప్రాంతాల ప్రజలలో కురుమ రామ్ రెడ్డి అనే పేరుతో ప్రజల్లో గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కరేటి శంకర్ రావు, సంపత్ రావు, విశ్రాంత డీఎఫ్‌వో ఖాజీపేట పురుషోత్తం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చాకిలం ఉపేందర్, న్యాయమూర్తి కంచ ప్రసాద్, మండల హేమంత్ కుమార్, జర్నలిస్టు శెంకేషి శంకర్ రావు, డాక్టర్ తాళ్ల రవి, చీకటి సమ్మయ్య, గుండు పూర్ణచందర్, బీసీ మేధావుల ఫోరం సభ్యులు వీరస్వామి, డాక్టర్ కొంతం కృష్ణ, వడ్నాల నరేందర్, రావుల బాలరాజు, కోరే కుమారస్వామి బ్రదర్స్ జిగురు శ్రీనివాస్ బుర్రి సురేందర్ శేఖర్ చీర వాసుదేవ్ మిత్ర పరపతి సంఘ సభ్యులు జనతా పరపతి సంఘం సభ్యులు పూర్వ మిత్ర పరపతి సంఘ సభ్యులు వినాయక పరపతి సంఘం సభ్యులు జై హనుమాన్ పరపతి సంఘ సభ్యులు మురికి రవి నంద రమేష్ గోపిరెడ్డి సురేష్ నరిగే శీను దయ్యాల వీరేశం కొండ్రెడ్డి నవీన్ రెడ్డి దివంగత మండల రాములు కుమారులు మండల పరశురాములు, మండల నరసింహ రాములు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు సభలో పాల్గొన్నారు.



# అక్రమ పచ్చడి తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్ దాడి

## ఒకరి అరెస్ట్ -- రూ.2.25 లక్షల విలువైన కల్తీ నిల్వలు స్వాధీనం



**మట్టెవాడ, జూన్ 25 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని కాశిబుగ్గ ప్రాంతంలో అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో అక్రమంగా పచ్చడి తయారీ, నిల్వలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశిబుగ్గ సాయి వీధిలో ఉన్న ఓ నివాస గృహంలో నిర్వహించిన తనిఖీల్లో పెద్ద ఎత్తున కుళ్లిపోయిన పచ్చడి ముడిసరుకులు, ఆహార పదార్థాలు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. వాటిని చిన్న ప్యాకెట్లలో ప్యాకింగ్ చేసి స్థానిక కిరాణ దుకాణాలు, ఇతర చిన్న వ్యాపార కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంలో కాశిబుగ్గ నివాసి అరికెల శ్రీనివాస్ (51)ని అదుపులోకి తీసుకున్నారు. దాడిలో 750 కిలోల టమాట, 900 కిలోల మామిడి, 200 కిలోల నిమ్మకాయలు, 100 కిలోల ఉసిరికాయలు, 150 కిలోల అల్లం-వెల్లుల్లి పేస్ట్‌తో కూడిన మొత్తం రూ.2,25,000 విలువైన కుళ్లిపోయిన, కల్తీ ఆహార నిల్వలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు బ్రాండ్ లేని లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలు, పచ్చళ్లను కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించారు. ఇలాంటి అక్రమ నిల్వ కేంద్రాలు లేదా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలని వారు కోరారు. ఈ దాడిని టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ. మధుసూదన్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ బండారి రాజు, ఆర్ఎస్ఐ ఓ.భాను ప్రకాష్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిర్వహించారు.

# శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి




**మట్టెవాడ, జూన్ 25 (పీపుల్స్ డైరీ):** కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని. పాలక వర్గాలు కార్పొరేట్ శక్తుల తొత్తులుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి ఆరోపించారు. శివనగర్ తమ్మెర భవన్లో గురువారం కందిక చెన్నకెశవులు అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించ బడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పని చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటా లకు సిద్ధం కావాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పులస ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గుంపల్లి మునీశ్వర్, సహాయ కార్యదర్శులు దామెర కృష్ణ, తాళ్లపల్లి జాన్ పాల్, ఇప్పుల రవి, జిల్లా నాయకులు ఎండి.అక్బర్, సంద్ర కుమార్, మియాపురం గోవర్ధన్, చిరంజీవి, స్వామి, పకీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏ.ఐ.ఎస్.బి 76వ వార్షికోత్సవం

**మట్టెవాడ, జూన్ 25 (పీపుల్స్ డైరీ):** అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏ.ఐ.ఎస్.బి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వేణురావు కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా కన్వీనర్ రోహిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ పాల్గొని మాట్లాడుతూ ఆల్ఇండియా విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్.బి) నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి అనుబంధంగా 1951 జూన్ 25న పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఏర్పడింది. నాటినుండి నేటి వరకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకై కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సోషలిజం సాధనకై విద్యార్థి యువకులలో జాతీయ భావాలను పెంపొందించడానికి, నేతాజీ కలలు కన్న భారత దేశ పునర్నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా గత 75 సంవత్సరాలుగా ఏ.ఐ.ఎస్.బి ఉద్యమిస్తోందని హకీమ్ నవీద్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన బాధ్యతను మరిచిపోయి సంఖ్య లేదనే సాకుతో 23,000 ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడానికి రేవంత్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆరోపించారు. తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచనలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు రోహిత్, సతీష్, హరీష్, శ్రీవాస్ పాల్గొన్నారు.

# 29న వరంగల్లో పార్టీ ఏకీకరణ నిర్మాణ రాష్ట్ర సదస్సు

## కమ్యూనిస్టులు ఐక్యతకు ఎంసిపిఐ(యు) నిరంతర కృషి - ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**మట్టెవాడ, జూన్ 25 (పీపుల్స్ డైరీ):** పార్టీలో తలెత్తిన కొన్ని విభేదాలతో విడివిడిగా వేరు వేరు కమిటీలుగా వ్యవహరిస్తూ నడుస్తున్న ఎంసిపిఐ(యు) ఐక్యంగా ముందుకు సాగేందుకు కృషి చేస్తున్నదని ఈ క్రమంలో రాష్ట్రంలో పార్టీ ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ రాష్ట్ర సదస్సును జూన్ 29న వరంగల్ నగరంలో జరపనున్నట్లు ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి వెల్లడించారు. కమ్యూనిస్టుల ఐక్యతకు ఎంసిపిఐ (యు) నిరంతరం కృషి చేస్తుందని ఆ దిశలో ఇతర కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని అన్నారు. గురువారం ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం సరైన దిశలో పనిచేయాల్సిన కమ్యూనిస్టులు వివిధ కారణాలతో దారులు చీలి పోరాడుతున్నారని ఈ క్రమంలో పెట్టుబడిదారులు, సామ్రాజ్య వాదులు పైచేయి సాధించి దోపిడిని విస్తృతం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టుల ఐక్యతకు ఎంసిపిఐ (యు) కట్టుబడి కృషి చేస్తుందని అందులో భాగంగా అంతర్గత విభేదాలతో పార్టీలోనే దూరంగా ఉంటున్న వారిని ఐక్యం చేసే దిశలో చర్చించి దేశ స్థాయిలో ఐక్యమైనట్లు ఆ క్రమంలోనే రాష్ట్రంలో సైతం ఏకీకరణ అయ్యేవిధంగా రాష్ట్ర నిర్మాణం సదస్సును జూన్ 29న వరంగల్ నగరంలోని అల్పాహారం కన్వెన్షన్ హాలులో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జిల్లా కమిటీ సభ్యులు ప్రతినిధులుగా హాజరవుతున్నారని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ జాతీయ నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, మోర్తాల చందర్ రావు, గోనె కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కన్నం వెంకన్న, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, నర్ర ప్రతాప్, కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, నీల రవి, మాస్ సావిత్రి, మాలోతు రాజేష్ నాయక్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, సహాయ కార్యదర్శి సుంచ జగదీశ్వర్, జిల్లా నాయకులు ముక్కెర రామస్వామి, బాషిపాక రమేష్, అప్పనపురి నరసయ్య, మాలి ప్రభాకర్, మహమ్మద్ హుస్సేన్, మంద భద్రయ్య, కూసం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**ఆత్మకూరు, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, వార్డు సభ్యుడు ఎలుకటి బాలరాజు తండ్రి ఆగయ్య ఇటీవల మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార స్వామి, మాజీ సర్పంచ్ కమల రాజేశ్వరరావు, గుడేపాడు మార్కెట్ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, వేల్పుల గణేష్, వంశి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి




**ఆత్మకూర్, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించేలా ఓటరు జాబితా సవరణ చేపట్టాలని సూచించారు. అర్హులైన వారందరి పేర్లు జాబితాలో నమోదు కావడంతో పాటు ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా కీలకమైందని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, బిఎల్ఓలు, బిఎల్ఏలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సాదా బైనామా నిబంధనలు సవరించాలి

## దళితుల స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలి!

## డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్!



**ఆత్మకూర్, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా చిన్న సన్నకారు రైతుల భూములను రెగ్యులరైజేషన్ ప్రక్రియలో భాగంగా సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి రకరకాల నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఈ నిబంధనలను సవరించాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆత్మకూర్ మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ సాదా బైనామా ద్వారా రైతులు కొనుగోలు చేసిన భూములకు అన్ని పత్రాలు ఉన్నప్పటికీ పొజిషన్లో రైతులు ఉన్నప్పటికీ అనుబవదార్ కాలంలో రైతుల పేర్లు నమోదు కాలేదనే కారణంతో అధికారులు దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా భూముల ధరలు విపరీతంగా పెరగడం వలన చాలా సంవత్సరాల క్రితం భూములు విక్రయించిన పట్టాదారుల వారసులు అభ్యంతరాలు తెలపడం ద్వారా ప్రక్రియ నిలిచిపోతుందని అన్నారు. కావున ఇలాంటి నిబంధనలను సవరించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో భాగంగా వాగ్దానం చేసినట్లుగా దళితులకు సంబంధించిన అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేసి హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. వివిధ గ్రామాలలో ఇప్పటికి కూడా దళితులకు స్మశాన వాటికలు లేవని ప్రభుత్వ భూములను దళితుల స్మశాన వాటికలకు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ తో పాటు రైతులు సాంబయ్య సూరయ్య సురేందర్ కరుణాకర్ యాదగిరి బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడుకులతో కలిసి రూ.17 లక్షలు కొట్టేసిన వ్యాన్ డ్రైవర్

## పాతబస్తీ ఏటీఎం క్యాష్ వ్యాన్ చోరీ..

**పీపుల్స్ డైరీ హైదరాబాద్**

హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఏటీఎం వ్యాన్ నుంచి డబ్బు దొంగతనం కేసులో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఏటీఎంలో పెట్టాల్సిన రూ.17 లక్షలు.. వ్యాన్ నుంచి చోరీకి గురి కాగా.. అది చేసింది ఆ వ్యాన్ డ్రైవరేనని పోలీసులు తేల్చారు. పాతబస్తీలోని ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ చోరీ తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఏటీఎం సొమ్మును తన కుమారుడితో కలిసి డ్రైవర్ శ్రీనివాస్ ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారమే.. రూ.17 లక్షల నగదును ఏటీఎం వ్యాన్ నుంచి చోరీ చేసి తండ్రీకొడుకులు బైక్‌పై పారిపోయినట్లు తేల్చారు.

చోరీ ఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు.. ఉప్పుగూడలో ఉన్న మరో కుమారుడికి డ్రైవర్ శ్రీనివాస్ కొంత డబ్బును ఇచ్చినట్లు గుర్తించారు. కొన్ని నెలల క్రితమే ఏటీఎంలలో నగదు నింపే ఏజెన్సీ కంపెనీలో డ్రైవర్ ఉద్యోగంలో శ్రీనివాస్ చేరాడు. శ్రీనివాస్‌కు భారీగా అప్పులు కావడంతో.. వాటి నుంచి బయటపడేందుకు.. ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తేల్చారు. జగిత్యాల సమీపంలో ఉన్న తన అత్త ఇంటి వద్ద నిందితుడు శ్రీనివాస్‌ను పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తోంది.

శ్రీనివాస్‌తో పాటు ఆయన ఇద్దరు కొడుకులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే డబ్బును రికవరీ చేయడంతోపాటు.. దాని వెనుక ఉన్న కుట్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే పోలీసులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఐఎస్ సదన్ పరిధిలో ఉన్న ఏటీఎంలలో డబ్బులు నింపే ప్రైవేట్ ఏజెన్సీ సిబ్బంది.. కలీం అనే వ్యక్తి ఆధ్వర్యంలో రూ.30 లక్షల నగదు ఉన్న 3 బ్యాగులతో ఏటీఎంలలో డబ్బును నింపారు. ఈ క్రమంలోనే ఈది బజార్ ప్రాంతంలోని వికాస్ స్కూల్ ఎదురుగా ఉన్న ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు ఏజెన్సీ సిబ్బంది ఏటీఎంలోకి వెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యాన్‌లో డ్రైవర్ శ్రీనివాస్ ఒక్కడే ఉన్నాడు. ఈ క్రమంలోనే రూ.17 లక్షలు ఉన్న బ్యాగ్‌ను తీసుకుని శ్రీనివాస్ అక్కడి నుంచి బైక్‌పై పారిపోయాడు.




ఇక ఆ విషయం తెలిసిన వెంటనే కలీం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు టీంలుగా ఏర్పడి నిందితులను కనిపెట్టే పనిలో పడ్డారు. సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాలు, నిందితుడి కాల్ లిస్ట్ పరిశీలించిన పోలీసులు.. ఈ కేసును వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి శ్రీనివాస్ నిందితుడు అని తేల్చారు. ఈ క్రమంలోనే శ్రీనివాస్ తన కుమారుడితో కలిసి శ్రీనివాస్ బైక్‌పై పరారైనట్లు గుర్తించారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
శుక్రవారం, 26 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 112


# అర్వణపల్లిలో ఘనంగా పీరీల పండుగ

## మత సామరస్యానికి ప్రతీకగా డప్పుల వాయిద్యాలతో పీరీల ఊరేగింపు



**కేసముద్రం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** అర్వణపల్లి గ్రామంలో మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని పీరీల పండుగను హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఘనంగా నిర్వహించారు. పది రోజుల పాటు పీరీలకు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించిన అనంతరం గురు వారం గ్రామంలో పీరీల ఊరేగింపు వైభవంగా సాగింది. యువకులు, పెద్దలు కలిసి పచ్చ, ఎరుపు రంగుల వస్త్రాలు, పూలమాలలతో అలం కరించిన పీరీలను భుజాలపై మోస్తూ, డప్పుల వాయిద్యాలు, కోలాటాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా డప్పులు వాయిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామస్తులు పీరీలకు మొక్కులు చెల్లించుకుని, గ్రామం సుభిక్షంగా ఉండాల ని, పాడిపంటలు బాగా పండాలని వేడుకున్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పీరీల పండుగ జరుపుకోవడం మత సామరస్యానికి నిదర్శనమని గ్రామ పెద్దలు తెలిపారు. ఊరేగింపు అనంతరం పీరీలను సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు.

# కరుణించు వరుణ దేవుడా!

## సాగు, తాగునీరు లేక పెనుగొండలో సర్పంచ్, గ్రామస్తుల ఆధ్వర్యంలో కప్పతల్లి ఊరేగింపు

**కేసముద్రం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** వర్షాలు లేక పంటలు వేయలేని పరిస్థితుల్లో పెనుగొండ గ్రామ సర్పంచ్ గ్రామస్తులతో కలిసి వాన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వానలు సరిగా పడకపోవడంతో దుక్కి దున్నినా నారు పోయడానికి, పత్తి విత్తనాలు వేయడానికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. బోర్లు, చెరువులు ఎండిపోయి తాగునీటికే కటకటగా మారింది. దీంతో ఆందోళన చెందిన సర్పంచ్ గ్రామ పెద్దలు, రైతులు, మహిళలతో కలిసి గ్రామంలోని రామాలయంలో వరుణయాగం, అభిషేకాలు చేశారు. అనంతరం కప్పతల్లి ఊరేగింపు నిర్వహించి వాన దేవుడా కరుణించు" అంటూ ప్రార్థించారు. సర్పంచ్ మాట్లాడుతూ, వానలు కురవకపోతే రైతుల బతుకులు ఆగమైపోతాయని, వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని వేడుకున్నారు. గ్రామస్తులంతా ఒక్కటై దేవుళ్లకు మొక్కులు చెల్లించుకున్నారు.



## సఖి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, జున్ 25 (పీపుల్స్ డైరీ):** భూపాలపల్లి పట్టణంలోని వన్ స్టాప్ సెంటర్ (సఖి కేంద్రం)ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో నిర్వహిస్తున్న పలు రికార్డులు,దస్త్రాలను పరిశీలించి అక్కడి సేవల తీరుపై ఆరా తీశారు. సహాయం కోసం వచ్చే బాధిత మహిళలకు సకాలంలో స్పందిస్తూ, మరింత మెరుగైన సేవలు అందించాలని సఖి కేంద్ర సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సమర్థవంతంగా చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సఖి కౌన్సిలర్ మాధవి, ఎన్ సుమలత, ఏ.తిరుపతి, కౌన్సిలర్ అజ్మీర శారద,29వ వార్డు ఇంచార్జ్ పుల్ల మహేష్,దాంట్ల శీను, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల పనితీరుపై సెర్ప్ బృందం అధ్యయనం



**ఆత్మకూరు, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ఆత్మకూరు మండలంలోని స్వర్ణభారతి మండల మహిళా సమాఖ్యను సర్ప్ (రాజుస్రా) బృందం గురువారం సందర్శించి మహిళా సంఘాల పనితీరును పరిశీలించింది. సంఘాల అవసరం, గత 20 ఏళ్లుగా సంఘాల్లో కొనసాగుతున్న సభ్యుల ఆర్థిక పురోగతి, చేపడుతున్న వ్యాపారాలు, కుటుంబ జీవన పరిస్థితులు, భవిష్యత్ సహకార అవసరాలపై సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అలాగే సెర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల పురోగతి, వాటిని సభ్యులు వినియోగించుకుంటున్న తీరును సంఘాలు, గ్రామ సమాఖ్యలు, మండల సమాఖ్య ప్రతినిధుల నుంచి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్ప్ బృంద సభ్యులతో పాటు డీఆర్డీఏ డీపీఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎంలు దివాకర్, రవీందర్, క్రాంతి, మండల సమాఖ్య ఏపీఎం సుజాత, అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి జ్యోతి, సీసీలు రజిని, అరుణ, కుమారస్వామి, రాజు పాల్గొన్నారు. యమునా వీవోకు చెందిన శివ సంఘం, కాకతీయ వీవోకు చెందిన భార్గవి సంఘం సభ్యులు హాజరయ్యారు.

## డి వార్మింగ్ డే పై అవగాహన



**చిట్యాల, జూన్ 25(పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ మౌనిక అధ్యక్షతన గురువారం చిట్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాలు నందు నేషనల్ ఇమ్యునైజేషన్ డే మరియు నేషనల్ డివార్మింగ్ డే కార్యక్రమాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో టీకాల ప్రాధాన్యం పిల్లల ఆరోగ్య పరిరక్షణలో డీ వార్మింగ్ పాత్ర పై వివరించారు. కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయశ్రీ ట్రైనింగ్ లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ ఎమ్మెల్ హెచ్పి డాక్టర్లు సూపర్వైజర్లు ఎంపీహెచ్ఈఓ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు హాజరు అయ్యారు.

## పేదల కల నిజం చేసేందుకే ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళపల్లి, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** మండలంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై పేదల కల నిజం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కొడిమాల ప్రగతి రాణి -అనిల్ నూతన ఇందిరమ్మ ఇల్లు గురువారం గృహప్రవేశంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతన గృహాన్ని ప్రారంభించారు..అనంతరం లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఇల్లు లేని పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ రేసు మమత సంజీవ్, తహసిల్దార్ జాలి సునీత, ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఆర్ ఐ శివరామకృష్ణ, చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, హౌసింగ్ ఏ ఈ చందన, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండి సుదర్శన్, తక్కల్లపల్లి రాజు, పోల్నేని లింగారావు, మంద రవీందర్, క్యాతరాజు రమేష్, గంగాధరి రాజు, పెంతల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి




**నల్లబెల్లి, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** నేటి యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు నల్లబెల్లిలోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్‌లో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్.ఐ. సాయి ప్రసన్న, వి.పి.ఓ. (నల్లబెల్లి, కొండైపల్లి) ఆర్. శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సాయి ప్రసన్న మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల చైర్మన్ నాగబోయిన రవి మాట్లాడుతూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తమ లక్ష్యాల సాధనపైనే దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమ ముగింపులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాడిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులందరూ "మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం... ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. జూన్ 26న జరిగే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషం. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నాగబోయిన రవి, డైరెక్టర్లు కవిత-బిక్షపతి, ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**పినపాక, జూన్ 25,(పీపుల్స్ డైరీ) :** మణుగూరు డీఎస్పీ ఆధ్వర్యంలో పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న శ్రీవిద్య జూనియర్ కళాశాలలో గురువారం యాంటీ-డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమానికి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.




## పార్థివదేహానికి నివాళులు



**చిట్యాల, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల గ్రామానికి చెందిన తిప్పనవేని రాజయ్య తండ్రి తిప్పనవేన చిన్న ఓదెలు మృతి చెందగా వారి పార్థివ దేహానికి టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు రాం రామ్‌చందర్ మాదిగ మాజీ ఉప సర్పంచ్ నిమ్మల స్వామి గురువారం నివాళులర్పించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో వారి వెంట ఎలవేన నర్సయ్య కారోబార్ మేకల అశోక్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ రద్దు చేయాలి : సంపత్ మాదిగ



**చిట్యాల, జూన్ 25(పీపుల్స్ డైరీ) :** యూరియా బుకింగ్ యాప్ రద్దు చేయాలని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు యూరియా అత్యంత అవసరం అని యూరియా కొరత లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలని యూరియా బుకింగ్ చేసుకోవడం తెలియని రైతులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఫర్టిలైజర్ దుకాణం యజమానులు విచ్చలవిడిగా యూరియాను బుకింగ్ చేసి బ్లాక్‌లో అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. స్మార్ట్ ఫోన్లు లేని రైతులు కౌలు రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉందని రైతుల పరిస్థితిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని యూరియా బుకింగ్ యాప్ రద్దు చేసి పాత పద్ధతిలోనే రైతులకు యూరియా ను అందించాలని జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొరత లేకుండా చూడాలని బ్లాక్‌లో యూరియాను అమ్ముతున్న ఫర్టిలైజర్ దుకాణం యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలి : రాంబాబు



**నూగురు వెంకటాపురం, జూన్ 25(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జూన్ 27న భద్రాచలం నియోజకవర్గ పర్యటనకు వస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం అక్షయ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించబోయే నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్, గొడవర్తి నరసింహమూర్తి నేతృత్వంలో జరగబోయే పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. వెంకటాపురం మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్ఐఆర్ పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యత్వ ఏజెంట్లు భారీ సంఖ్యలో తరలివచ్చి, ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## నూతన నాయబ్ తహసీల్దార్ నియామకం

**నల్లబెల్లి, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో సుదీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న నాయబ్ తహసీల్దార్ పోస్టును భర్తీ చేయడం పట్ల స్థానిక ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత పరికిరత్నం మాదిగ తదితరులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.గత ఏడాది కాలంగా నాయబ్ తహసీల్దార్ విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో అకాల మరణం చెందిన దివంగత రాజేష్ ఖన్నా మరణానంతరం ఆ పోస్టు ఖాళీగా ఉండటంతో, కార్యాలయ సిబ్బందితో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని పత్రికా ముఖంగా, విజ్ఞాపన పత్రాల ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.ప్రజా సంఘాల విన్నపాలకు సానుకూలంగా స్పందించి, వెంటనే నాయబ్ తహసీల్దార్‌ను నియమించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయబ్ తహసీల్దార్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, రెవెన్యూ సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని వారు కోరారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులే రాయబారులు కావాలి

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆత్మకూర్ పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

**ఆత్మకూర్, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో యువత, ముఖ్యంగా విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ఆత్మకూర్ సిఐ సంతోష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు "సే నో టు డ్రగ్స్", "మత్తుకు దూరంగా.. భవిష్యత్తు కు దగ్గరగా", "ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి మాదకద్ర వ్యాలకు నో చెప్పండి" వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ ప్లకార్డులు, బ్యానర్లను ప్రదర్శించారు. అనంతరం జాతీయ రహదారి-163పై "సే నో టు డ్రగ్స్" అనే సందేశంతో భారీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలను ఆకట్టుకోవడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనపై బలమైన సందేశాన్ని సమాజానికి అందించింది.




ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యాభ్యాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామి కావాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన, చిత్రలేఖనం, ప్రసంగ పోటీలు నిర్వహించా రు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విద్యా హక్కుల చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు...

### నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు



**మణుగూరు, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యా హక్కుల చట్టం అమలును నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఆరోపించారు. గురు వారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పలు కీలక అంశాలను వెల్లడించారు. భారత రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కు ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలి కకు ఉచిత, నిర్బంధ విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు గుర్తింపు పొందిన విద్యాసంస్థలపై ఉందని ఆయన పేర్కొన్నారు. 2022 సంవత్సరంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, అనాథలు, ప్రమాదాలు లేదా అనారోగ్య కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు, ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు అప్పటి విద్యాశాఖ అధికారుల సమక్షంలో హామీ ఇచ్చాయని గుర్తుచేశారు. మండల పరిధిలోని 16 ప్రైవేట్ పాఠశాలలు ప్రతి ఏడాది కనీసం ఐదుగురు అర్హులైన పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తామని ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ఇప్పటి వరకు వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులను పక్కనపెట్టి ఉపాధ్యాయులు, బస్సు డ్రైవర్లు, క్లీనర్ల పిల్లలను చూపిస్తూ ఉచిత విద్య అందిస్తున్నట్లు రికార్డులు సృష్టించడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యా హక్కుల చట్టాన్ని అమలు చేయడంలో విఫలమైన పాఠశాల యాజమాన్యాలపై, బాధ్యులైన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి అందుతున్న ప్రలోభాలు, బహుమతుల కారణంగానే కొందరు అధికారులు మౌనం పాటిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. అర్హులైన నిరుపేద విద్యార్థులకు న్యాయం జరిగేలా త్వరలోనే తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేయనున్నట్లు కర్నే రవి వెల్లడించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి

## బీఎల్ఓకు వివరాలు నమోదు చేసిన వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారమ్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్

- ఓటరు జాబితా సవరణలో మొదటి దశను పకడ్బందీగా నిర్వహించాలి
- ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలి
- పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలి





**ఖమ్మం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే హౌస్-టు-హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 46వ డివిజన్‌లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓ జిల్లా కలెక్టర్‌కు వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారమ్‌ను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా ఫారమ్‌లో వివరాలు నమోదు చేసి అధికారులకు తిరిగి సమర్పించారు. ఎస్ఐఅర్ కార్యక్రమ నిర్వహణ, ఫారమ్‌ల పంపిణీ, సేకరణ విధానాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హత గల ఓటరును గుర్తించి, వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఎన్నికల సంఘానికి క్షేత్రస్థాయి ప్రతినిధులుగా వ్యవహరిస్తారని, వారి పని తీరుపైనే ఈ కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసే సమయంలో ప్రజలకు తలెత్తే సందేహాలను నివృత్తి చేస్తూ, కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో మొదటి నాలుగు నుంచి ఐదు రోజులలోపు ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఫారమ్‌లను అందజేసే సమయంలో వాటిని పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, తదుపరి సందర్శనలో వాటిని సేకరిస్తామని స్పష్టం చేయాలని చెప్పారు. ఫారమ్‌లు సమర్పించని పక్షంలో సంబంధిత వ్యక్తుల పేర్లు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో కనిపించవని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులు లేదా ఫారమ్‌లు స్వయంగా నింపలేని వారికి బీఎల్ఓలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరుకి తప్పని సరిగా ఎన్యుమరేషన్ ఫారమ్ అందేలా చూడాలని, ఇంట్లో లేని సందర్భాల్లో కనీసం మూడు సార్లు సందర్శించి ఫారమ్ అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫారమ్ పంపిణీ జరిగినట్లు రసీదు లేదా ఇతర ఆధారాలు భద్రపరచుకోవాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో ఇప్పటికే పేరు ఉన్న అర్హులైన ఓటర్ల నుంచి ఈ దశలో ఎలాంటి సహాయక పత్రాలు తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఓటరు జాబితాను 2002 జాబితాతో మ్యాపింగ్ చేసి, వివరాలు ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. జూలై 31న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎన్యుమరేషన్ ఫారమ్‌లు సమర్పించిన వారి పేర్లు మాత్రమే ఉంటాయని, ఫారమ్‌లు ఇవ్వని వారి పేర్లు జాబితాలో కనిపించకపోవచ్చని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివాసం మారిన వారు, అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు, కొత్తగా వచ్చిన నివాసితుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు. ఇతర నియోజక వర్గాల్లో ఓటర్లుగా ఉన్నవారిని ఫారమ్-8 ద్వారా ఓటు బదిలీ చేయించే చర్యలు చేపట్టాలని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడికి ఫారమ్-6 అందించి కొత్త ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఓటరు మరణించినట్లు, నివాసం మార్చుకున్నట్లు లేదా అక్కడ నివసించడం లేదని సమాచారం వచ్చినప్పుడు తగిన ఆధారాలు, స్థానికుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, సరైన ధృవీకరణ లేకుండా ఏ ఓటరు పేరును తొలగించరాదని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణలో పారదర్శకత, నిష్పాక్షికత తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలు రాబోయే మూడు నెలలపాటు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరుని చేరుకుని వారి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఈఆర్వోలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఫారమ్‌ల పంపిణీ నుంచి సేకరణ వరకు ప్రతి దశలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బీఎల్ఓలు తమ సాధారణ విధులతో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎస్ఐఆర్ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులున్నారు.

# మాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు : టౌన్ ఏసీపీ రమణమూర్తి





**ఖమ్మం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలు లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో టౌన్ ఏసీపీ పాల్గొని మాట్లాడుతూ... ఖైదీలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, దుష్పరిణామాలు వాటి నుంచి విముక్తి పొందే మార్గాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. జైలు జీవితం నుండి బయటపడిన తర్వాత వారు ఆరోగ్యకరమైన, నేరరహిత జీవితాన్ని గడపడానికి కౌన్సెలింగ్ అవసరమన్నారు. ముఖ్యంగా చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు తప్పవని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ శ్రీధర్, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, జైలర్ సక్రూ, తదితరులున్నారు.

# బిఎల్ఓ ఓటరు ధ్రువీకరణపై అవగాహన





**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు పట్టణం మండలం కార్యక్రమం మడుగు సాంబమూర్తి అధ్యక్షతన నేటి నుండి ప్రారంభం కానున్న ఓటరు ధ్రువీకరణ కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే ఓటరు ధ్రువీకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తరఫున నియమించిన బిఎల్ఎలు (బూత్ లెవెల్ ఏజెంట్లు) పార్టీకి చెందిన చురుకైన కార్యకర్తలను ఎంపిక చేసి, ఓటరు జాబితా పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఏఎంసి చైర్మన్ భానోత్ రాంబాబు, ఇల్లందు పట్టణ అధ్యక్షులు బొల్లా సూర్యం, మండల అధ్యక్షులు మండల రామ్ మహేష్, భద్రాద్రి జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు నయీముద్దీన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, వార్డు కౌన్సిలర్లు మహమ్మద్ జాఫర్, సైదే మియా, చిల్లా విజయభారతి, గోపగాని రాజు గౌడ్, నీలపు రమేష్, కొర్లపాటి కిరణ్, సర్పంచులు శారద, పాయం స్వాతి ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్యులు, సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి, వారి సహాయకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. భవనం ప్రారంభోత్సవానికి ముందే ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండాలని, అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి గుంతలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రుల్లో ప్రతి రోగి సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు. అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలోని విడివోస్ కాలనీలో కొనసాగుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఇంటింటి సర్వే, వివరాల నమోదు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ అధికారులు, తదితరులున్నారు.

## పామ్ ఆయిల్ సాగుపై అవగాహన



**ఏన్కూరు, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** హిమాంనగర్ గ్రామంలో పామ్ ఆయిల్ ప్లాంటేషన్‌ను మండల వ్యవసాయ అధికారి నరసింహారావు సందర్శించారు. ఈ క్రమంలో రైతులకు పామ్ ఆయిల్ పంట మంచి లాభదాయకమని, రైతులు పామ్ ఆయిల్ పంట వేసుకోవడానికి మొగ్గు చూపాలని చెప్పారు. పంట వేసేటప్పుడు 2-3 అడుగుల లోతు గుంత తీసి 1-2 సంవత్సరాల మొక్కలు నాటితే, మొక్కల వేర్లు నేలలో కూరుకుపోయి వర్షాభావ పరిస్థితుల్లో ఎటువంటి నష్టం వాటిల్లకుండా దృఢంగా ఉంటాయని సూచించారు. అదే విధంగా పామ్ ఆయిల్‌లో అంతర పంటలు సాగు చేసి అధిక ఆదాయం మరియు ప్రభుత్వం ఎకరాకు 4 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. రైతులు పామ్ ఆయిల్ సాగును విస్తృతంగా పెంచి మంచి లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సపావట్ సైదులు, రైతు సేవా కేంద్రం ప్రతినిధి సాయి, రైతులు బానోత్ సురేష్, బానోత్ రాజోలి తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో సర్ ప్రక్రియ ప్రారంభం



**ఏన్కూరు జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** మండల వ్యాప్తంగా గురువారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ ప్రారంభమయింది. బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టారు. ఈ సర్వేకుగాను మండల వ్యాప్తంగా 37 మంది బి ఎల్ ఓ లను, 4 గురు సూపర్ వైజర్లను నియమించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందిస్తున్నారు. అర్హత గల ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడమే సర్వే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. టిఎల్ పేటలో సర్వే ప్రక్రియను మండల ఏఈ ఆర్ఓ, సిహెచ్. శేషగిరిరావు పరిశీలించారు. సర్వే పకడ్బందీగా, సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.

## రేపు జాబ్ మేళా నిర్వహణ

### 5 వేల ఉద్యోగాల ఎంపిక కోసం కిట్స్, వరంగల్‌లో జాబ్ మేళా నిర్వహణ



**ఖమ్మం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.డి.సి.) ఆధ్వర్యంలో వరంగల్ కౌశల్ మహోత్సవ్ పేరిట కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్ నందు జూన్ 27న (శనివారం) ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 5000 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇంటర్ ఆపై విద్యార్హతలు ఉండి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## జూలై 10లోగా దరఖాస్తు చేసుకోవాలి : డిఐఈవో

**ఖమ్మం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ఇంటర్మీడియట్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పీ.హెచ్.డబ్ల్యూ-ఫిమేల్) ఒకేషనల్ కోర్సులో మార్చి 2022 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 10 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# 'సీతారామ' పూర్తిచేస్తారా? లేదా?

## సీఎం రేవంత్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్..



**ఖమ్మం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధ్వజమెత్తారు. నిధులను వరదలా పారించి ప్రాజెక్టును 2026 పంద్రాగష్టు లోగా అందుబాటు లోకి తీసుకొస్తామని 2024 వైరా సభ, సీతారామ పంప్ హౌస్ ల ప్రారంభం సందర్భంగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని తుంగలో తొక్కారన్నారు. ఈనెల 30న చింతకాని మండలంలో నిర్వహించే రైతు, ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్న సీఎం సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తారో లేదో? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే దుమ్ముగూడెం (సీతారామ) ప్రాజెక్టు సిద్ధించింద న్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంతో పాటు తానూ ఈ ప్రాజెక్టు సాధనకు పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వర రావు, యర్రా శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు.

### నెలన్నర రోజుల్లో సీతారామ పూర్తి చేయగలరా?

కాంగ్రెస్‌ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ప్రభుత్వం జిల్లాను నిరాదరణకు గురిచేస్తోందని పోతినేని అన్నారు. 2026 పంద్రాగష్టు లోగా సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తామని స్వయంగా సీఎం పెట్టిన గడువు నెలన్నర రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. రూ.18వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం రూ.8వేల కోట్లు ఇప్పటికే ఖర్చుపెట్టామని, ఇంకా రూ.10వేల కోట్లతో ప్రాజెక్టు రెండేండ్లలో పూర్తవుతుందని 2024లో సీఎం చెప్పిన మాటను వీడియో రూపంలో ప్రదర్శించారు. సీఎం పెట్టిన 2026 పంద్రాగష్టు గడువుకు ఇంకా నెలన్నర రోజులు మాత్రమే ఉంది.. చేయగలరా? అని ప్రశ్నించారు. రూ.18వేల కోట్ల అంచనాలు రూ.19వేల కోట్లకు చేరాయన్నారు. సీఎం హామీ ఇచ్చిన తర్వాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారని, రెండింటిలో కలిపి రూ.600 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముగ్గురు మంత్రులు తలా ఒక కాల్వ చొప్పున తవ్వుకుంటున్నారని తెలిపారు. శ్రీనివాసరెడ్డి మున్నేరు టూ పాలేరు లింక్ కెనాల్, తుమ్మల రాజీవ్, భట్టి జవహర్ కెనాల్స్ తవ్వుకుంటున్నారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికాకుండా కాల్వలు తవ్వుకుంటే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 2016 ఫిబ్రవరిలో కేసీఆర్ రోళ్లపాడు వద్ద ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 2003లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం 2,600 కి.మీ పాదయాత్ర చేశారని తెలిపారు. 2012లో తాను జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకూ వెయ్యి మంది రైతులతో తాను పాదయాత్ర చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కృష్ణా గోదావరి అనుసంధానం కోసం ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు విషయంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో మంత్రులు కెనాల్స్ తీస్తూ పోతే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 124 కి.మీ పొడవున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్స్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 104 కి.మీ పూర్తయ్యాయని చెప్పారు. 104 కి.మీ వద్ద జూలూరుపాడు, దమ్మాయిగూడెం టన్నెల్స్ పూర్తి చేస్తే గోదావరి నీళ్లు పాలేరు రిజర్వాయర్ లో కలుస్తాయన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తారా? లేదా? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ఓ ప్రాజెక్టు పూర్తి చేశారా? ఓ పరిశ్రమ, ఓ యూనివర్శిటీ స్థాపించారా? అని నిలదీశారు. ఏమి చేశారని రైతులు, ప్రజలు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా వేసిన పంటల్లో 30శాతం విత్తనాలు మొలకెత్తలేదన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నీళ్లు రాకపోతే ఏంటి పరిస్థితి? అని సీఎంను ప్రశ్నించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.22వేల కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయిస్తే దీనిలో కేవలం రూ.360 కోట్లు సీతారామకు కేటాయించటం సిగ్గు చేటన్నారు. 2026 ఖరీఫ్ రైతుభరోసా నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పోతినేని తెలిపారు. కానీ 2024, 2025 రబీ రైతుభరోసా నిధులు ఇస్తారో... లేదో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వేయడానికి ఇచ్చే రైతుభరోసా నిధులను సంవత్సరాల కొద్దీ పెండింగ్ పెట్టడాన్ని తప్పుబట్టారు.

- పూర్తి కోసం సీఎం పెట్టిన గడువు పూర్తి
- సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే 'దుమ్ముగూడెం'
- 2024, 2025 రబీ రైతుభరోసా సంగతేంటి?
- కాంగ్రెసును ఆదరించినా ఖమ్మం జిల్లా నిరాదరణ
- 8 నెలలైనా 'సామినేని' హత్యకేసు తేల్చలే..!
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి..
- ఖమ్మం జిల్లా విద్యారంగం ఖాళీలమయం
- ఏమి చేశారని రైతు, ప్రజా ఆశీర్వాదం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

### శాంతిభద్రతల క్షీణత

రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని పోతినేని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య జరిగి 8 నెలలవుతున్నా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ హత్యకు పాల్పడిన వారిలో కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని రామారావు భార్య చెబుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఈ హత్య విషయమై తేల్చాలని మండల కేంద్రం మొదలు శాసనసభ దాకా దీనిని తీసుకెళ్లామన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని ఈ విషయమై కలిసిన సందర్భాలను వివరించారు. రామారావు హత్య జరిగిన చింతకాని మండలంలోని సభకే సీఎం హాజరవుతున్న నేపథ్యంలో ఈ సభా వేదికపై నుంచే దీనికి సమాధానం చెప్పాలని కోరారు. హత్య, దొంతనం, రేప్ ఏది జరిగినా హోటరీంశాఖ మంత్రిగానూ ఉన్న సీఎం పట్టించుకోరా? అని ప్రశ్నించారు.

### విద్యారంగానికి చేసిందేంటి.?

ఖమ్మం జిల్లా విద్యారంగానికి ప్రభుత్వం చేసిందేంటని సుదర్శన్ నిలదీశారు. ఓ యూనివర్శిటీ నిర్మించారా? అని అడిగారు. ఖమ్మం జిల్లాలో 21 ఎంఈవో పోస్టులుంటే 19, డైట్ కళాశాలలో 13కు 13 పోస్టులు రెగ్యులర్ ఉద్యోగులు లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆలోచన మంచిదే అయినా ఆచరణ ఏదన్నారు. బ్రేక్ ఫాస్ట్ అమలవుతుందా? అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా ఆచరణయోగ్యమైన దిశగా చర్యలు ఉండాలన్నారు. జిల్లా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని ముఖ్యమంత్రి, మంత్రులను హెచ్చరించారు, జవాబుదారీ ఉండేలా సీఎం ప్రకటనలు ఉండాలని కోరారు.

## ఎమ్మెల్సీకి కేజీబీవీ ఉపాధ్యాయుల వినతి



**గణపురం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలో జరిగిన ఓ ఉపాధ్యాయుడి పదవీ విరమణ కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డిని గణపురం కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గత పద్దెనిమిదేళ్లుగా వంద శాతం ఫలితాలు ఇస్తున్నామని, కానీ సమాన పనికి సమాన వేతనం లేక శ్రమ దోపిడికి గురవుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా ఇరవై నాలుగు గంటలూ విద్యార్థినులకు రక్షణగా ఉంటున్నామన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం శాశ్వతం చేయాలని, కుదరకపోతే సమాన వేతనం, సమ్మె జీతం, ఆరోగ్య కార్డులు, జీవిత బీమా, రెండవ శనివారం సెలవు, కేర్ టేకర్, రెండవ ఏఎన్ఎం, సమ్మర్ క్యాంప్ ఈఎల్ వర్తింపజేయాలని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన తమ న్యాయమైన కోరికలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ లావణ్యతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**చిట్యాల, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** పంట దిగుబడి రాక పంట నష్టాలు అప్పుల బాధతో మండలం లోని జూకల్ గ్రామానికి చెందిన సౌడ కిషన్ (32) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. మృతుని భార్య సౌడ అశ్విని చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు ప్రకారం మృతుడు సౌడ కిషన్‌తో ఆమెకు 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కిషన్ గత రెండేళ్లుగా వ్యవసాయంతో పాటు స్థానికంగా మొక్కజొన్న, పత్తి కొనుగోలు వ్యాపారం (ట్రేడింగ్) చేసేవాడు. అయితే ఇటీవల పత్తి పంటకు పురుగు పట్టడం వల్ల తీవ్రంగా పంట నష్టం వాటిల్లింది. దీనికి తోడు వ్యాపారంలో కూడా భారీగా నష్టాలు వచ్చాయి. వ్యాపార నిర్వహ ణ కోసం, కుటుంబ అవసరాల కోసం కిషన్ స్థానికంగా తెలిసిన వారి వద్ద పెద్ద మొత్తంలో చేతి బదుళ్లు (అప్పులు) తీసుకు న్నాడు. అలాగే హౌసింగ్ లోన్‌కు సంబంధించిన ఈఎంఐలు కూడా సకాలంలో చెల్లించలేకపోయాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో, తీవ్ర మనస్తాపానికి మరియు మానసిక వేదనకు గురై డిప్రెషన్‌లోకి వెళ్ళిపోయాడు. ఈ క్రమంలో, ఈనెల 14న నాడు రాత్రి సుమారు 7:30 గంటల సమ యంలో కిషన్ చేను వద్దకు వెళ్లి వస్తాను అని భార్య కు చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లాడు. ఎంతసేప టికీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన భార్య అశ్విని అతని మొబైల్ ఫోన్‌కు ప్రయత్నిం చగా అది స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీంతో ఆందోళన చెందిన ఆమె వెంటనే తన మామగారైన సౌడ సాంబయ్యకు, ఇతర కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసింది. అందరూ కలిసి వ్యవసా య చేను వద్దకు వెళ్లి వెతకగా కిషన్ అక్కడ పడి ఉండి ప్రాణాపాయ స్థితిలో కనిపించాడు. ఎందుకు ఇలా చేశావని తండ్రి సాంబయ్య అడగగా అప్పుల బాధ భరించలేకే తాను గడ్డి మందు తాగినట్లు కిషన్ తెలిపాడు. వెంట నే కుటుంబ సభ్యులు అతనిని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథ మిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అదే రోజు రాత్రి 11:00 గంటలకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఈనెల 23 వరకు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో, హైదరా బాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు శ్రమించినప్పటికీ ఫలితం లేక కిషన్ చికిత్స పొందుతూ ఈనెల 25 అనగా గురువారం తెల్లవా రుజామున 04:00 గంటలకు మరణించాడు. తన భర్త మరణంపై ఎవరిపైనా ఎలాంటి అనుమానాలు లేవని కేవలం అప్పుల బాధ ఆర్థిక ఇబ్బందుల వల్లే తన భర్త ఈ నిర్ణయం తీసుకున్నాడని భార్య అశ్విని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా చిట్యాల పోలీసులు చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతునట్లు చిట్యాల-ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు.



## నీటి సంపులో పడి రెండేళ్ల చిన్నారి మృతి

**చిట్యాల, జూన్ 25(పీపుల్స్ డైరీ) :** మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన కంచు భీరన్న మౌనిక దంపతులకు రెండేళ్ల కుమార్తె ఉంది. గురువారం ఆడుకుంటూ బయటకు వెళ్లిన చిన్నారి ఇంటి ముందు ఉన్న నీటి సంపులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందింది. సంపులోకి తొంగి చూడగా కాలుజారి పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో కుటుంబంలో విషాదం నెలకొంది.

## రైతులు తమ వివరాలు నమోదు చేయించుకోవాలి



**కరకగూడెం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ప్రయోజనాలు పొందుటకు అర్హులైన రైతులు తమ బ్యాంకు ఖాతా వివరా లను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద వెంటనే నమోదు చేయించు కోవలెనని వ్యవసాయ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం నిధులు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు నేరుగా మీ బ్యాంకు ఖాతాలో జమ కావడానికి సరైన బ్యాంకు వివరాలు నమోదు చేయడం తప్పనిసరి. కావు న అర్హులైన రైతులందరూ వీలైనంత త్వరగా తమ బ్యాంకు వివరాలను సమర్పించి రైతు భరోసా పథకం ప్రయోజనాలను పొందగలరని మండల వ్యవసాయ అధికారి చటర్జీ తెలిపారు.

# ఆగస్టు మొదటివారం నాటికి యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి

## యాతాలకుంట టన్నెల్ లోపలికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించిన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు

**ఖమ్మం, జూన్ 25 (పీపుల్స్ డైరీ) :** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలక భాగమైన యాతాలకుంట టన్నెల్ నిర్మాణం, లైనింగ్ పనులను ఆగస్టు మొదటి వారం నాటికి పూర్తిచేసి గోదావరి జలాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం సత్తుపల్లి మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సందర్శించారు. టన్నెల్ లోపలికి నడుచుకుంటూ వెళ్లి పనుల పురోగతి, లైనింగ్ నిర్మాణం, భద్రతా ప్రమాణాలు, నాణ్యత నియం త్రణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి పనుల వేగంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడు తూ... యాతాలకుంట టన్నెల్ నిర్మాణ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. యాతాలకుంట టన్నెల్ పూర్తి కావడం ద్వారా సత్తుపల్లి ట్రంక్ కాలువకు గోదావరి జలాలు చేరి సత్తుపల్లి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. టన్నెల్ పూర్తయిన వెంటనే రుద్రాక్షపల్లి, బేతుపల్లి ప్రాంతాలతో పాటు ఎన్టీఆర్ ప్రధాన కాలువకు నీటి సరఫరా సులభతరం అవుతుందని తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలించి ఆయకట్టు రైతులకు నీటి కొరత లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా వ్యవసాయాభివృద్ధికి విశేష అవకాశాలు ఏర్పడతాయని వివరించారు. యాతాలకుంట టన్నెల్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనంగా సుమారు లక్ష ఎకరాలకు సాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీంతో రైతులు పంటలు సాగు చేసే అవకాశం కలుగుతుందని, వ్యవసాయ ఉత్పాదకతతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. టన్నెల్ నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి ఇరిగేషన్ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, మరింత వేగంపెంచి మిగిలిన లైనింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రెండు వైపులా అదనపు యంత్రాలు, సిబ్బందిని వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల అమలులో ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనా లేదా ఇతర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు దాటకుండా పనులు పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికే గోదావరి జలాలు బేతుపల్లి చెరువు, సత్తుపల్లి ఆయకట్టు ప్రాంతాలకు చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడు తూ... పనులను మరింత వేగవంతం చేసి ఆగస్టు లోపల పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు. టన్నెల్ నిర్మాణ సమయంలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పనుల ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ టన్నెల్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరిక్షిత్ మెహ్రా, చీఫ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కృష్ణ, ఇంజినీరింగ్ సిబ్బంది, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులున్నారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com